http://www.agnidharanews.com

# అగ్నిధార

శనివారం 7 మార్చి 2026

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# అర్హులందరికీ ఇళ్లు

- అర్హుల్లో మరొకరికి ఇచ్చే ఛాన్స్!
- అలాంటి వారికి ఇందిరమ్మ ఇళ్లు రద్దు
- ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- సర్కారు అండతో దశల వారీగా ఇళ్ల నిర్మాణం
- నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికీ కనీసం ముగ్గు పోయని వారు 7000 మంది




హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కొనసాగిస్తోంది. గూడు లేని పేదల సొంత స్థలాల్లో ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో ఇళ్లు నిర్మించుకుంటున్నారు. అయితే కొంతమంది మాత్రం నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు. ఈ తరహా లబ్ధిదారుల వివరాలపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇప్పటికీ ముగ్గు పోయని వారు ఎవరైనా ఉంటే, అలాంటి వారి ఇళ్ల మంజూరును రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది. - మిగతా3లో



## భారత వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచంతో పోటీ పడాలి

- ప్రధాని మోదీ
- వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలి
- భారత వ్యవహాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు రావాలి
- దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలి

## సివిల్స్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా



- మెరుగైన ర్యాంకులు సాధించింది వీళ్లే
- యూపీఎస్‌సీ సివిల్స్ పరీక్షల ఫలితాలు విడుదల
- సివిల్స్ ఫలితాల్లో అనూజ్ అగ్నిహోత్రికి మొదటి ర్యాంకు
- తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులకు ర్యాంకులు

హైదరాబాద్

ఆలిండియా సర్వీసుల్లో నియామకాల కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్స్-2025 తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు యూపీఎస్సీ ఫలితాలను ఇవాళ మధ్యాహ్నం విడుదల చేసింది. ఇందులో అనూజ్ అగ్నిహోత్రికి మొదటి ర్యాంకు లభించింది. తాజా ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు.


సివిల్స్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన తెలుగు అభ్యర్థులు

జశ్వంత్ చంద్రకు 23వ ర్యాంకు - మిగతా3లో

## దేశ అభివృద్ధికి అంతర్గత భద్రత ఎంతో ముఖ్యం



- దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి
- నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిది
- రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని భద్రతాదళాలు ఓడించాయి



## బిహార్‌లో తొలి బీజేపీ సర్కార్

సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చు?

బిహార్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నీతీశ్ నామినేషన్

సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చు?


## పెరిగిన ఎండ తీవ్రత

- ఆ జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు
- తెలంగాణలో మొదలైన భానుడి భగభగలు
- 39 డిగ్రీలను తాకిన ఎండలు
- నేడు 6 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ




హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత మార్చి నెల మొదటి వారంలోనే ప్రారంభమైంది. ఈ ఏడాదిలో తొలిసారి గురువారం ములుగు జిల్లాలోని మంగపేటలో గరిష్ఠంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ అర్బన్, ఖమ్మం అర్బన్, ధర్మపురి ప్రాంతాల్లోనూ 38.9 డిగ్రీలు, మరో 14 జిల్లాల్లో 38.5 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగానూ ఎండ తీవ్రత మరింత పెరిగింది. మధ్యాహ్నం పూట ఆరు బయటకు వచ్చిన వారు తట్టుకోలేక వెంటనే నీడపట్టుకు వెళ్తున్నారు. రెండు రోజులుగా అనేక ప్రాంతాల్లో సాధారణం కన్నా 2.2 - మిగతా3లో



## చార్‌ధామ్ యాత్ర రిజిస్ట్రేషన్లు ప్రారంభం

- ఏప్రిల్ 19 నుంచి చార్‌ధామ్ యాత్ర తీర్థయాత్ర ప్రారంభం
- దశల వారిగా తెరుచుకోనున్న ఆలయ తలుపులు




## లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు

- ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే ఒప్పందం ఉంటుందన్న ట్రంప్
- యుద్ధం ముగిశాక ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ
- ట్రంప్ సరికొత్త నినాదం.. 'మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్'
- హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేసిన అమెరికా సబ్‌మెరైన్
- యుద్ధం దెబ్బకు 90 డాలర్లకు చేరిన ముడిచమురు ధరలు

# మాదిగల హక్కులకు చట్టబద్ధత

- కర్ణుడిలా నేనూ మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డాను
- భవిష్యత్తులో మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం
- గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలను ఇచ్చిందంటూ ధ్వజం
- "మాదిగలు కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీ, ఎమ్మెల్యేలు అవ్వాలి
- మీ ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత నాది
- మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునే వారిని మీరే నిలువరించాలి
- మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా
- కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం



హైదరాబాద్

మాదిగల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మద్దతిస్తూ అండగా నిలిస్తే మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అధికార దుర్వినియోగానికో మూటలు సంపాదించుకోవడానికో రాజకీయాల్లోకి రాలేదని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహా, మాదిగ సామాజిక వర్గ ఉద్యోగులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మాదిగ, మాదిగ ఉపకులాల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తానని రేవంత్ రెడ్డి - మిగతా3లో

# చార్‌ధామ్ యాత్ర రిజిస్ట్రేషన్లు ప్రారంభం

భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చార్‌ధామ్ యాత్రకు సమయం దగ్గరపడుతోంది. ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి తీర్థయాత్ర ఏప్రిల్ 19న ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం యాత్రకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసింది. ఇదే సమయంలో ఆన్?లైన్ రిజిస్ట్రేషన్?? ప్రక్రియను కూడా శుక్రవారం ప్రారంభించింది. ఇక యాత్రికులు తమ తీర్థయాత్ర తేదీలను ప్లాన్ చేసుకుని ఆన్?లైన్?లో రిజిస్ట్రేషన్? చేసుకోవచ్చు. ప్రతి ఏడాది మాదిరిగానే దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు ఈ పుణ్యక్షేత్రాలను సందర్శించడానికి వస్తుంటారు. అయితే, భక్తుల సౌకర్యార్థం ఎప్పటిలాగే ఈసారి కూడా రిజిస్ట్రేషన్?ను తప్పనిసరి చేసింది అధికార యంత్రాంగం. రిజిస్ట్రేషన్ కోసం అధికారిక పోర్టల్, మొబైల్ యాప్?ను ఏర్పాటు చేసింది. అదేవిధంగా యాత్రకు రెండు రోజుల ముందు (ఏప్రిల్ 17)న ఆఫ్?లైన్? రిజిస్ట్రేషన్? కూడా ప్రారంభమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇందుకోసం రిషికేశ్?, హరిద్వార్, దేహ్రాదూన్‌లో కౌంటర్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. అక్షయ తృతీయ సందర్భంగా ఏప్రిల్? 19న గంగోత్రి, యమునోత్రి తలుపులు తెరుచుకోవడంతో తీర్థయాత్ర ప్రారంభమవుతుంది. ఏప్రిల్? 22న కేదార్?నాథ్?, ఏప్రిల్? 23న బద్రీనాథ్?లో తలుపులు తెరుచుకుంటాయి. రిజిస్ట్రేషన్ చేసుకున్న యాత్రికులు ప్రయాణ సమయంలో రిజిస్ట్రేషన్ స్లిప్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని అధికారులు సూచించారు.

యాత్రకు సంబంధించిన వివరాలు
చార్‌ధామ్ యాత్ర -ఏప్రిల్ 19న ప్రారంభం
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ- మార్చి 6
యమునోత్రి గంగోత్రి ద్వారాలు- ఏప్రిల్ 19
కేదార్‌నాథ్- ఏప్రిల్ 22
బద్రీనాథ్- ఏప్రిల్ 23
ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం 50 కౌంటర్లు ఏర్పాటు
రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఉచితం

"యాత్రకు ముందు రిజిస్ట్రేషన్? తప్పనిసరి. అదేవిధంగా యాత్రికులు ప్రయాణానికి సంబంధించిన మార్గదర్శకాలను పాటించాలి. యాత్రను సులభతరం చేయడమే ఈ ఆన్?లైన్? ప్రక్రియ ముఖ్య ఉద్దేశం. ఆన్?లైన్?లో నమోదు చేసుకోలేని యాత్రికులు ఆఫ్?లైన్?లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇందుకోసం మొత్తం 50 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. వీటిలో 30 కౌంటర్లు రిషికేశ్?లో మరో 20 వికాస్?నగర్? (దెహ్రాదూన్?)లో ఉంటాయి. యాత్రికులు ఎప్పుడైనా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉండనున్నాయి."



### తీర్థయాత్ర మార్గాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు

అదేవిధంగా, చార్‌ధామ్ యాత్రకు భక్తులు భారీ సంఖ్యలో రానున్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని, తీర్థయాత్ర మార్గాల్లో కనీస సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. భక్తులు వెళ్లే మార్గాల్లో తాగునీరు, మరుగుదొడ్లు ఇతరత్రా సౌకర్యాలు కల్పించనున్నారు. అదేవిధంగా అత్యవసర సమయాల్లో యాత్రికులకు తక్షణ వైద్య సహాయం అందేలా ఆరోగ్య సేవలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికులకు మార్గనిర్దేశం చేయడానికి స్పష్టమైన సంకేతాలు అందేలా ఏర్పాటు చేస్తున్నారు. యాత్రలో రవాణా సజావుగా జరిగేలా మొత్తం 1880 బస్సులు సిద్ధం చేశారు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే, చార్?ధామ్? ఆలయాల్లోకి మొబైల్ ఫోన్స్, కెమెరాలు తీసుకెళ్లడంపై పూర్తిగా నిషేధం విధించనున్నట్లు అధికారులు ఇదివరకే ప్రకటించారు. జనవరి 17న జరిగిన రిషికేశ్ ట్రాన్సిట్ క్యాంప్? ప్రాంగణంలో చార్?ధామ్ యాత్ర నిర్వహణ, నియంత్రణ సంస్థ నిర్వహించిన సమావేశంలో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతేడాది ఆలయ ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్స్, కెమెరాలు తీసుకెళ్లడం వల్ల దర్శన నిర్వహణలో అనేక సమస్యలు తలెత్తాయని అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. బద్రీనాథ్ ధామ్‌లో సింగ్ ద్వారం దాటిన తర్వాత మొబైల్ ఫోన్లు, కెమెరాలను అనుమతించబోమని గఢ్?వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే పేర్కొన్నారు. అలాగే, కేదార్‌నాథ్‌లో కూడా చబూతర ప్రాంతంలో కెమెరాలు ఉపయోగించడంపై అనుమతి లేదని చెప్పారు.

### రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా

చార్‌ధామ్ యాత్ర కోసం రిజిస్టర్? చేసుకోవడానికి భక్తులకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం రెండు సదుపాయాలను అందుబాటులోకి తెచ్చింది. వెబ్ పోర్టల్: తీవస్త్రఅర్‌తీఖ్‌అశీఋఅస్‌శీబతీఅర్‌ఋతీవ.బ.ని.స్త్రశీజ.ఱఅ సందర్శించి నమోదు చేసుకోవచ్చు. అలాగే, మొబైల్ యాప్: ుశీబతీఅర్ ఋతీవ ఖ్ఘుఖ్ఘునెష్ట్రుఅం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చు.

# భారత వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచంతో పోటీ పడాలి

వ్యవసాయ రంగాన్ని ఎగుమతుల ఆధారితంగా, ప్రపంచదేశాలతో పోటీపడే విధంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యవసాయ రంగం నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన మూడో వెబినార్‌లో 'వ్యవసాయం, గ్రామీణ పరివర్తన' అనే అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని ప్రధాని మోదీ అధికారులకు సూచించారు. పంటల వైవిధ్యీకరణపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయ రంగంపై దృష్టి పెట్టేలా రాష్ట్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాని తెలిపారు. "వ్యవసాయం సుదీర్ఘకాలం నుంచి దేశాభివృద్ధికి వ్యూహాత్మక స్తంభంగా ఉంది. ఆ ఆలోచనతోనే మా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిరంతరం బలోపేతం చేసింది. దాదాపు 10కోట్ల మంది రైతులు 4 లక్షల కోట్లకుపైగా పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా లబ్ధి పొందారు. ఎంఎస్‌పీ సంస్కరణల వల్ల రైతులకు ఒకటన్నర రెట్ల ఆదాయం లభిస్తోంది. సంస్థాగత క్రెడిట్ కవరేజీ 75శాతానికి పెరిగింది. పీఎం పసల్ యోజన ద్వారా 2లక్షల కోట్ల మేర బీమా చెల్లింపులు జరిగాయి. అనేక ప్రయత్నాల వల్ల రైతుల చాలావరకు నష్టాలు తగ్గాయి. వారికి ఆర్థిక భద్రత లభించింది. ఫలితంగా వ్యవసాయ రంగం ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది."



### ఆ పంటలపై స్పెషల్ ఫోకస్

2026-27 బడ్జెట్?లో జీడిపప్పు, కోకో, శ్రీగంధం లాంటి అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించనట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. వంట నూనెలు, పప్పు ధాన్యాలపై ఒక జాతీయ మిషన్, అలాగే ప్రకృతి వ్యవసాయంపై మరో జాతీయ మిషన్? ఏర్పాటు వంటివి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాయని ఆయన అన్నారు. "మనం అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులను పెంచినప్పుడే, మన దేశ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయిలో పోటీకి సిద్ధంగా మార్చగలం " అని మోదీ స్పష్టం చేశారు.

### సేంద్రియ వ్యవసాయంపై దృష్టి

ప్రస్తుత ప్రపంచం ఆరోగ్యం పట్లల మరింత స్పృహతో ఉందని మోదీ అన్నారు. అందుకే సంపూర్ణ ఆరోగ్యం కోసం సేంద్రియ ఆహారంపై ప్రజలు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. "మనం రసాయన రహిత, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ఈ ప్రకృతి వ్యవసాయమే మన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరువ అయ్యేలా ఒక రహదారిని నిర్మిస్తుంది" అని మోదీ అన్నారు. భారత సుదీర్ఘ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయం ఒక వ్యూహాత్మక మూలస్తంభమని ఆయన నొక్కి చెప్పారు. తమ ప్రభుత్వం నిరంతరం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా దాదాపు 10 కోట్ల మంది రైతులు రూ.4లక్షల కోట్ల ఎక్కువ మొత్తాన్ని పొందారని మోదీ తెలిపారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ వ్యవసాయ, గ్రామీణ పరివర్తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు.

### పాడి పరిశ్రమ పరిస్థితి ఏమిటి?

ఇక పాడి పరిశ్రమ గురించి కూడా మోదీ కీలక విషయాలు వెల్లడించారు. జంతువులకు గాలికుంటు వ్యాధి (ఫుట్ అండ్ మౌత్ డిసీజ్?) నుంచి రక్షించేందుకు, ఇప్పటి వర కు 125 కోట్ల కంటే ఎక్కువ డోసుల టీకాలను అందించామని చెప్పారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద సాంకేతికను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. "మా ప్రభుత్వ హయాంలో పాడి రైతులకు కూడా కిసాన్ క్రెడిట్? కార్డుల ద్వారా లబ్ధి చేకూరుతోంది. ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పశుసంవర్ధక మౌలిక సదుపాయల అభివృద్ధి నిధిని (ఏహెచ్?ఐడీఎఫ్?)ను ప్రారంభించాం. మేను గోవర్ధన్ యోజనను అమలు చేస్తున్నాం. గోవర్ధన్ యోజనలో భాగంగా పశువ్యర్థాలను, చెత్తను వినియోగించుకుని, మన గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు. పాల ద్వారా మాత్రమేకాదు, ఆవు పేడ ద్వారా కూడా ఆదాయాన్ని పొందవచ్చు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి ప్రాధాన్యతను ఇచ్చి ప్రోత్సహించాలని కోరుతున్నాను." 'కేవలం ఒకే రకమైన పంటపై ఆధారపడడం రైతులకు ప్రమాదకరమని గత అనుభవాల ద్వారా తెలుసుకున్నాం. పైగా ఇది ఆదాయ మార్గాలను కూడా పరిమితం చేసేస్తుంది. అందుకే మేము పంటల వైవిధ్యం (క్రాప్? డైవర్సిఫికేషన్)పై దృష్టి సారించాం. వాస్తవానికి వ్యవసాయం అనేది రాష్ట్రాల పరిధిలోని అంశం. రాష్ట్రాలకు భారీ వ్యవసాయ బడ్జెట్లు ఉన్నాయి. రాష్ట్రాలు వాటి బాధ్యతలను నెరవేర్చడంలో సహాయపడడానికి, మా సూచనలు సద్వినియోగం అయ్యేలా చూడడానికి మేము నిరంతరం వారిని ప్రోత్సహిస్తాం. గ్రామాలకోసం, రైతుల కోసం రాష్ట్రాలు కేటాయించే ప్రతి పైసాను చాలా తెలివిగా వినియోగించాలి' అని అన్నారు.

# లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు

ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందం జరగాలన్నా, ఆ దేశం బేషరతుగా లొంగిపోవడం మినహా మరో మార్గం లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ చేశారు. "ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలి! ఆ తర్వాత అక్కడ గొప్ప, ఆమోదయోగ్యమైన నాయకత్వం రావాలి. అప్పుడే మేము, మా మిత్రదేశాలు కలిసి ఇరాన్‌ను వినాశనం అంచుల నుంచి బయటకు తీసుకొస్తాం. ఇరాన్‌ను ఆర్థికంగా మునుపటి కంటే బలంగా తీర్చిదిద్దుతాం. ఇరాన్‌కు గొప్ప భవిష్యత్తు ఉంటుంది" అని ట్రంప్ పేర్కొన్నారు. అంతేకాకుండా తన ఎన్నికల నినాదాన్ని గుర్తుచేస్తూ.. "మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్" అంటూ కొత్త నినాదాన్ని వినిపించారు. మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. క్షిపణి దాడులు, నావికాదళ దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై దాడులు విస్తృతం చేయగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడుతోంది. కొన్ని రోజుల కిందట హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా సబ్‌మెరైన్ దాడి చేసి ముంచేయడం ఉద్రిక్తతలను పతాక స్థాయికి చేర్చింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఇరాన్‌లో వెయ్యి మందికి పైగా మరణించగా, ఇజ్రాయెల్, లెబనాన్‌లలో డజన్ల కొద్దీ ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురుస్తుండటంతో వేలాది మంది రాజధానిని వదిలి వారిపోతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా, ట్రంప్ యుద్ధ అధికారాలను నియంత్రించేందుకు చేసిన ప్రయత్నాలను వాషింగ్టన్‌లో సెనేట్ రిపబ్లికన్లు అడ్డుకున్నారు. ప్రస్తుతానికి అమెరికా బలగాలు నేరుగా రంగంలోకి దిగకపోయినా, భవిష్యత్తులో ఆ అవకాశాన్ని వైట్‌హౌస్ కొట్టిపారేయలేదు. ఈ యుద్ధం ప్రభావం ప్రపంచ వాణిజ్యం, ఇంధన సరఫరాలపై తీవ్రంగా పడుతోంది. హార్ముజ్ జలసంధిలో దాడుల భయంతో నౌకల రాకపోకలు తగ్గిపోవడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్లకు చేరాయి. భద్రతా కారణాల దృష్ట్యా పలు షిప్పింగ్ సంస్థలు




## దేశ అభివృద్ధికి అంతర్గత భద్రత ఎంతో ముఖ్యం



దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోదీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ లేదా తెలంగాణలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఒడిశా కటక్‌జిల్లాలోని ముండలిలో జరిగిన సీఐఎస్ఎఫ్ 57వ వార్షికోత్సవంలో పాల్గొన్న అమిత్ షా తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కనేవారి కలలను భద్రతా దళాలు కల్లలు చేశాయన్నారు. "ఈ సందర్భంగా దేశప్రజలకు ఒక విషయం స్పష్టం చేయాలనుకుం టున్నా. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్స్‌రహితంగా మారుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి నుంచి నేపాల్?లోని పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కన్నవారిని భద్రతాదళాలు పూర్తిగా ఓడించి తమ ఆధిపత్యం చాటుకోనున్నాయి. ప్రధాని మోదీ సారథ్యంలో భద్రతాదళాలకు ఇది అతిపెద్ద విజయం కానుంది."

### దేశ అభివృద్ధికి అంతర్గత భద్రత ఎంతో ముఖ్యం : షా

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్? మారాలంటే అంతర్గత భద్రత చాలా కీలకమని అమిత్? షా పేర్కొన్నారు. దేశంలోని కీలక ప్రాంతాల్లో సీఐఎస్ఎఫ్ దళాలు పటిష్ఠ భద్రతను కల్పిస్తూ ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నాయని చెప్పారు. దేశంలోని వివిధ జలాశయాలు, పరిశ్రమలు, విమానాశ్రయాలు, పార్లమెంట్ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు రక్షణను అందిస్తున్నాయని చెప్పారు. అయితే, దేశంలో శాంతి వాతావరణం నెలకొన్నప్పుడే ఆర్థిక వృద్ధి సాకారమవుతుందని షా చెప్పుకొచ్చారు. అదేవిధంగా, దేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలంటే పరిశ్రమల అభివృద్ధి అవసరమని షా నొక్కి చెప్పారు. అయితే, ఆ బాధ్యతను సీఐఎస్ఎఫ్ సమర్థంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

### సీఐఎస్ఎఫ్ సేవలను ప్రశంసించిన అమిత్ షా

ఇదిలా ఉండగా, సీఐఎస్ఎఫ్ స్థాపించి 56 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆ దళాలు సాధించిన పురోగతిని అమిత్ షా ప్రశంసించారు. సీఐఎస్?ఎఫ్? చిన్న స్థాయిలో ప్రారంభమై, ప్రస్తుతం పారిశ్రామిక భద్రత రంగంలో అగ్రస్థానానికి చేరుకుందని కొనియాడారు. దేశ చరిత్రలో ధైర్యం, త్యాగం, అంకితభావంతో ఈ దళం ప్రతి సవాల్‌ను సమర్థంగా ఎదుర్కొందని, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించిందని పేర్కొన్నారు. సీఐఎస్?ఎఫ్? లేకుండా దేశ పారిశ్రామిక అభివృద్ధి దార్శనికతను ఊహించలేమన్నారు. మరోవైపు, దేశంలోని అన్ని ఓడరేవుల భద్రతా బాధ్యతలను సీఐఎస్ఎఫ్‌కు అప్పగించాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రైవేట్ పరిశ్రమలకు కూడా హైబ్రిడ్ విధానంలో భద్రత అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం!

అదేవిధంగా, 2047 నాటికి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు అమిత్? షా. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రంగంలోనూ అగ్రస్థానాన్ని సాధించడం, అలాగే 2027 నాటికి దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడం, అనే ఈ తీర్మానాలను ప్రధానమంత్రి ప్రజల ముందు ఉంచారని ఆయన ఎత్తి చూపారు.

### కేంద్ర హెూంమంత్రికి ఘన స్వాగతం పలికిన ఒడిశా సీఎం

ఇదిలా ఉండగా, వివిధ ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనడానికి శుక్రవారం ఒడిశాకు చేరుకున్న అమిత్? షాకు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ భువనేశ్వర్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం భువనేశ్వర్‌లో రూ.890 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న రెండు నివాస ప్రాజెక్టులను ప్రారంభించారు. దాంతో పాటు మూడు రిజర్వ్ బెటాలియన్‌లకు షా శంకుస్థాపన కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్? మాఝీ, అసెంబ్లీ స్పీకర్ సురామ పాఢీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్? తదితరులు పాల్గొన్నారు.

## బిహార్‌లో తొలి బీజేపీ సర్కార్

బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సుదీర్ఘకాలం సీఎంగా కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లనుండటంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. అయితే బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరు చేపడ్తారనే విషయమై తీవ్రచర్చ మొదలైంది. సీఎం రేసులో బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే మధ్యప్రదేశ్, రాజస్థాన్, దిల్లీ, ఒడిశాలో మాదిరిగా అనూహ్యంగా కొత్తవారికి అవకాశం దక్కే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. బిహార్‌లో తమ ప్రభుత్వం ఏర్పడాలన్న బీజేపీ కల ఎట్టకేలకు సాకారం కానుంది. 4నెలల క్రితం జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 89స్థానాలతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించటంతో సీఎంగా నీతీశ్‌కుమార్‌ను మార్చటం తథ్యమనే విశ్లేషణలు అప్పుడే మొదలయ్యాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండోసారి జేడీయూ కంటే బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుపొందింది. ఈ నేపథ్యంలో గతేడాది జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం పూర్తిగా కమలం పార్టీ కార్యక్రమంగానే సాగింది. కొత్త మంత్రివర్గంలో సింహభాగంతో పాటు కీలకమైన హోంశాఖను కాషాయదళం దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులతో పాటు పలువురు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఆర్జేడీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు తేజస్వీయాదవ్, బిహార్‌లో బీజేపీ మహారాష్ట్ర తరహా రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. దళితులు, ఓబీసీలను వ్యతిరేకించే కమలం పార్టీ సామాజిక కోణంతో తన అజెండా అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు.

1990ల్లో బిహార్ రాజకీయాల్లో అగ్రవర్ణాల ఆధిపత్యానికి ముగింపు పలికిన మండల్ ఉద్యమంతోనే లాలూప్రసాద్ యాదవ్, నీతీష్ కుమార్ కీలక నేతలుగా ఎదిగారు. ఇప్పుడు బీజేపీ కూడా సామాజిక వ్యూహంతోనే బడుగు, బలహీన వర్గాలకే సీఎం పీఠం కట్టబెట్టవచ్చనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. బిహార్ ఉపముఖ్యమంత్రి, హోంశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సామ్రాట్ చౌదరి కోయెరీ- ఓబీసీ సామాజికవర్గానికి చెందినవారు. ఈ వర్గానికి ఇప్పటివరకు సీఎం అయ్యే అవకాశం రాలేదు. ఆయనను పెద్ద నాయకుడిని చేస్తామని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ప్రకటించారు. అయితే సామ్రాట్ చౌదరీ ఆర్జేడీ నుంచి వచ్చి పదేళ్లు కూడా కాకపోవడంతో బీజేపీ అధినాయకత్వం ఆయనపై ఎంతవరకు విశ్వాసం చూపుతుందన్నది ఆసక్తి రేపుతోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ అయోధ్య ఉద్యమ సమయం నుంచి ఏబీవీపీలో, ఆరెస్సెస్‌లో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన బిహార్‌లో అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి చెందినవారు. నిత్యానందరాయ్‌కు అవకాశం ఇస్తే అగ్రవర్ణాలు, నీతీష్ కుమార్ వర్గానికి చెందిన కుర్మీలు, ఇతర అత్యంత వెనుకబడినవర్గాల నుంచి వ్యతిరేకత రావచ్చని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.

### అర్హత ఆధారంగానే సీఎం అభ్యర్థి ఎంపిక

మధ్యప్రదేశ్, రాజస్థాన్, దిల్లీ, ఒడిశా మాదిరిగా ఎవరూ ఊహించని నాయకుడు లేదా అగ్రవర్ణాలకు చెందిన నేతకు సీఎం పీఠం దక్కే అవకాశం ఉందని కొందరు బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మండల్ ఉద్యమం తర్వాత సీఎం పీఠం అగ్రవర్ణాలకు దూరమనే అనుమానాలను యూపీ, రాజస్థాన్, మహారాష్ట్రల్లో చెరిపేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. బిహార్‌లో కూడా అర్హత ఆధారంగానే సీఎం అభ్యర్థి ఎంపిక జరగొచ్చని బీజేపీ నేతలు అంటున్నారు.

### నీతీశ్ కుమారుడికి డిప్యూటీ సీఎం!

మరోవైపు బీజేపీ ఆధిపత్యంతో జేడీయూలో తమ ఉనికి పట్ల ఆ పార్టీకి చెందిన కొందరు సీనియర్ నేతల్లో ఆందోళన మొదలైంది. కుటుంబ రాజకీయాలను వ్యతిరేకించే నీతీశ్? కుమార్ తన కుమారుడు నిశాంత్‌ను 2రోజుల క్రితమే రాజకీయరంగ ప్రవేశం చేయించారు. ఆయనకు ఉపముఖ్యమంత్రి పదవి దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. ఇకముందు పరిస్థితులు పాతరోజుల్లా ఉండకపోవచ్చని, నీతీష్ కుమారుడితో సహా తమ మంత్రులంతా పదవుల్లో కొనసాగాలంటే బీజేపీ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిందేనని జేడీయూకు చెందిన ఓ సీనియర్ నేత ఆవేదన వ్యక్తంచేశారు.

# పెరిగిన ఎండ తీవ్రత

-మొదటిపేజీ తరువాయి

డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈరోజు 6 జిల్లాల్లో 40 డిగ్రీలపైన నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ఔట్‌లుక్ రిపోర్టు సూచించింది. ఈ వారంలో చాలా జిల్లాల్లో సాధారణం కన్నా 1 నుంచి 1.5 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### మూడో వారం కంటే ముందే

మార్చి నెలలో సాధారణంగా మూడో వారం తరువాత ఎండల తీవ్రత ఎక్కువగా పెరుగుతుంది. దీనికి భిన్నంగా ఈ ఏడాది మొదటి వారమే సూర్యుడు జనాలకు చుక్కలు చూపిస్తున్నాడు. మార్చి 20లోపు గత పదేళ్లలో అత్యధికంగా 2022 మార్చి 18న నల్గొండలో 43.5, భద్రాచలంలో 42.8 డిగ్రీల సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

### జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి

లఎండల తీవ్రత నుంచి రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ ప్రభుత్వానికి, ప్రజలకు కీలకంగా సూచించింది. మధ్యాహ్నం పూట ఆరుబయటకు రాకుండా నీడపట్టున మాత్రమే ఉండాలని, సమయానికి తగినంత నీరు తాగాలని పేర్కొంది. ఎండ తీవ్రతకు వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున చల్లని ప్రాంతాల్లో సేదతీరాలని సూచించింది.

నేడు ఆరెంజ్ హెచ్చరికలు ఉన్న జిల్లాలు (40 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు) ఇవే : భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట.

27 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు (40 డిగ్రీల లోపు)

పైన 6 జిల్లాలు మినహా మిగిలిన 27 జిల్లాలకు శుక్రవారం అధికారులు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. వీటిలో మహబూబాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, మంచిర్యాల, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో 39.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉన్నట్లు తెలిపారు.



"ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ వైపు గాలులు వీస్తున్నాయి. గాలుల్లో తేమ శాతం తక్కువగా ఉంటుండటంతో సాధారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నా వేడి మాత్రం ఎక్కువగా అనిపిస్తుంది. రాష్ట్రంపై ఒక ద్రోణి ప్రభావం కొనసాగుతోంది. దీనివల్ల కొన్ని ప్రాంతాలకు వేడి నుంచి ఉపశమనం కలిగినా, నాలుగు రోజుల తరువాత ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి" -ధర్మరాజు, హైదరాబాద్ వాతావరణశాఖ అధికారి

### కరెంట్ బిల్లు తక్కువగా రావాలంటే

ఈ సీజన్‌లో ప్రజలు కూలర్లు, ఏసీల వినియోగానికి పోటీ పడటం సహజమే. ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్?కార్డుదారులకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లులు జారీ చేసి ఖర్చును భరిస్తోంది. ఇంతకంటే ఒక్క యూనిట్? ఎక్కువైనా మొత్తం బిల్లు కచ్చితంగా చెల్లించాల్సిందే. అందువల్ల పరిమితి మించకుండా వేసవిలో వేడి నుంచి ఉపశమనం పొందే ఏసీ, కూలర్, ఫ్యాన్?లను జాగ్రత్తగా వినియోగిస్తే ఇటు ఎండ నుంచి, అటు కరెంటు బిల్లు నుంచి తప్పించుకోవచ్చు మరి.

# సివిల్స్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

-మొదటిపేజీ తరువాయి

గూడెల్లి సృజనకు 55వ ర్యాంకు
బానోత్ లక్ష్మీరచనకు 178వ ర్యాంకు
డీఎస్‌కే ప్రచేత్‌కు 193వ ర్యాంకు
ఎస్.వర్షిత్‌రెడ్డికి 259వ ర్యాంకు
ఎం.పవన్‌కుమార్‌రెడ్డికి 297వ ర్యాంకు
సారోటు రాముకు 463వ ర్యాంకు
వెలిమినేటి విక్రమసింహారెడ్డికి 541వ ర్యాంకు
ఆర్?. ధనంజయకు 554వ ర్యాంకు
కేశబోయిన అఖిల్ సాయినాథ్‌కు 566వ ర్యాంకు
గుమ్మల శ్వేతకు 573వ ర్యాంకు
హైదరాబాద్ షాద్‌నగర్‌కు చెందిన పి. ఇంద్రార్చితకు 627వ ర్యాంకు
పల్లి ప్రమోద్ విష్ణుకు 640వ ర్యాంకు
వెలిమినేటి విజయసింహారెడ్డికి 682వ ర్యాంకు
పోతుపురెడ్డి భార్గవ్‌కు 738వ ర్యాంకు
పుడారి రాహుల్‌కు 748వ ర్యాంకు
కుమ్మరి శ్రవణ్‌కుమార్‌కు 768వ ర్యాంకు
కత్తిమాని అనిరుధ్‌కు 786వ ర్యాంకు
కోరపోతుల శ్రీకర్‌రాజుకు 806వ ర్యాంకు
ఇస్లావత్ శ్రీరామ్ హర్షకు 823వ ర్యాంకు
ఈదుల వేగినికి 837వ ర్యాంకు
కట్టా ప్రత్యూషకు 908వ ర్యాంకు
గోగుల రాజశేఖర్‌కు 920వ ర్యాంకు
గుగులోతు జితేందర్ నాయక్‌కు 939వ ర్యాంకు

ఫెసిలిటేషన్ సెంటర్? నంబర్ : కేంద్ర ప్రభుత్వంలో పలు శాఖల్లో ఐఏఎస్?, ఐఎఫ్?ఎస్?, ఐపీఎస్ లాంటి అఖిల భారత సర్వీసులు? సహా పలు సర్వీసుల్లో ఉద్యోగాల భర్తీకి



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్? ప్రతి ఏటా సివిల్స్? పరీక్షను నిర్వహిస్తున్న విషయం విదితమే. అభ్యర్థుల ఎంపిక ప్రిలిమినరీ, మెయిన్స్?, పర్సనాలిటీ టెస్ట్?(ఇంటర్వ్యూ) ద్వారా జరుగుతుంది. 2025లో నోటిఫికేషన్?ను విడుదల చేయగా మే 25న ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. అందులో సత్తాచాటిన వారికి మెయిన్స్? పరీక్షను నిర్వహించారు. మెయిన్స్?లో ప్రతిభ చూపిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇవాళ తుది ఫలితాలను వెలువరించారు. సివిల్స్? పరీక్ష లేదా నియామకాలకు సంబంధించి ఏదైనా సమాచారం లేదా స్పష్టత తదితరాల కోసం ఫెసిలిటేషన్? కౌంటర్?ను ఏర్పాటు చేశారు. ఆఫీసు పని వేళల్లో అంటే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు స్వయంగా లేదా 23385271/23381125/23098543 నంబర్ల ద్వారా సంప్రదించవచ్చని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్? ఓ ప్రకటనలో పేర్కొంది.

సివిల్స్ విజేతలకు అభినందనలు తెలిపిన సీఎం : ఇవాళ విడుదలైన యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విజేతలను సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వం-సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్? అభయ హస్తం సాయం అందుకున్న వారిలో 20 మంది సివిల్స్?కు ఎంపికవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# సంక్షేమ పథకాల్లో పారదర్శకత- సాంకేతికతతో అక్రమాలకు చెక్

**హైదరాబాద్ :** తెలంగాణలో పాలనా యంత్రాంగాన్ని మరింత చైతన్యవంతం చేస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ఒక సమగ్రమైన రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో వార్డు సభ్యులు, సర్పంచుల నుంచి మేయర్ల వరకు ప్రతి ప్రజాప్రతినిధిని భాగస్వాములను చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కేవలం అధికార యంత్రాంగమే కాకుండా, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైనప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం జిల్లా కేంద్రాల్లో ప్రజాప్రతినిధులకు వారి విధులు, బాధ్యతలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన సమాచారాన్ని ప్రింటెడ్ మెటీరియల్ రూపంలో అందజేయనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఫేషియల్ రికగ్నిషన్ సాంకేతికత ప్రతి పథకంలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆసరా పింఛన్లలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆసరా పింఛన్లలో ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా సుమారు 3 లక్షల మంది అనర్హులను తొలగించింది ప్రభుత్వం. సాంకేతికతను సక్రమంగా వినియోగించుకపోవడం వల్ల గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గ్రామ, వార్డు సభల్లో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను బహిరంగంగా వెల్లడించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కలుగుతున్న లబ్ధిని లెక్కలతో సహా వివరించడం ద్వారా పాలనలో జవాబుదారితనం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సంప్రదాయం నుంచి ఆధునికతవైపు తెలంగాణ అన్నదాతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ముఖ్యంగా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. వ్యవసాయ పంప్‌సెట్‌ల స్థానంలో సోలార్ పంప్ సెట్? వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని, ఇళ్లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆదాయం పొందే మార్గాలపై అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖకు సూచించారు. వ్యవసాయం శాఖ కేవలం విత్తనాలు, ఎరువులు పంపిణీకే పరిమితం కాకుండా శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని సకాలంలో రైతులకు అందించే, ఏ నేలలో ఏ పంట వేస్తే లాభదాయకమో సూచించాలని ఆదేశించారు. యూరియా యాప్‌లో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి, నానో యూరియా వినియోగాన్ని క్షేత్రస్థాయి ప్రదర్శనల ద్వారా రైతులకు చేరువ చేయాలని నిర్ణయించారు. నాణ్యమైన సేవల దిశగా రాష్ట్రంలోని ప్రభుత్వం వైద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్థానిక పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలతో అనుసంధానం చేయనున్నారు. మెడికల్ కాలేజీల్లో అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన వైద్యులు, ప్రొఫెసర్ల సేవలు సామాన్య ప్రజలకు కూడా అందేలా రిఫరల్ విధానాన్ని బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. విద్యా రంగంలో సంస్కరణలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగాన్ని అరికట్టే బాధ్యతను విద్యాసంస్థల యాజమాన్యాలకే అప్పగించారు. విద్యార్థుల మానసిక స్థితిని గమనిస్తూ వారికి సరైన మార్గదర్శనం చేసేందుకు ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలో సైకాలజిస్ట్‌లను నియమించడం తప్పనిసరి చేయనున్నారు. మరోవైపు మధ్యాహ్నం భోజన పథంలో ఎక్కడా అంతరాయం కలగకుండా ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు చెల్లించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రజాభద్రత, మౌలిక సదుపాయాలు రహదారి భద్రతకు పెద్దపీట వేస్తూ, రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారులపై గుంతలు, ప్రమాదకర ప్రాంతాల సమాచారం పంపేందుకు ఒక ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురా నున్నారు. ప్రజలు పంపేసమాచారం ఆధారంగా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. ఆర్టీసీ, సరకు రవాణా వాహనాల డ్రైవర్ల కోసం వారు నిరంతరం కలుసు కునే చోట్లే ఉచిత కంటి పరీక్షల శిబిరాలను నిర్వహించాలని రవాణా శాఖకు ఆదేశించారు. నగరాల్లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, విద్యార్థి హాస్టళ్ల భద్రత, అనుమతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వాటి యాజమాన్యాలను జవాబుదారీ చేయాలని సూచించారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ఓఆర్ఆర్ పరిసరాల్లో నిర్మాణ వ్యర్థాలను పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీలను బాధ్యులను చేస్తూ జరిమానాలు విధించాలని ఆదేశించారు

## మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. మీరు బాధ్యతతో వ్యవహరిస్తేనే అనుకున్న న్యాయాన్ని చేయగలుగుతానని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునే వారిని మీరే నిలువరించాలంటూ ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. పన్నుల సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు.

### విద్యకు మా ప్రభుత్వం పెద్దపీట వేసింది

అట్టడుగు స్థాయిలో ఉన్న మాదిగ, ఉపకులాల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. 'ప్రజా ప్రభుత్వం-ప్రగతి ప్రణాళిక' పేరుతో చేపట్టిన 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులకు పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధికి అందరూ ముందుండాలన్న సీఎం అందుకు విద్య కీలక పాత్ర పోషిస్తుందని చెప్పుకొచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అందరూ చదువుకుని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతిలోపు మాదిగల సమస్యలు తీర్చేందుకు నిధులిస్తామని, నివేదికలు సిద్ధం చేయాలని సీఎస్?కు రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంను మాదిగ కులాల నేతలు సన్మానించారు.

### ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి చదువొక్కటే

పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవని చదువొక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి అని రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్య కోసం ప్రణాళికలు రచిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం ప్రణాళికలను అమలు చేసేది మీరే అని మాదిగ ఉద్యోగులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్తులో మాదిగల హక్కులకు చట్టబద్ధత కల్పిస్తామని వివరించారు. గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలను ఇచ్చిందని, మాదిగలు బర్రెలు, గొర్రెలు కాసుకోవాలా మీ పిల్లలు మాత్యం రాజ్యాలు ఏలాలా అని బీఆర్ఎస్ అధినేతను ఉద్దేశించి విమర్శించారు. మాదిగల సమస్యలను పరిష్కారంపై నివేదికలు తయారు చేసి కార్యాచరణ సిద్ధం చేయాలని మంత్రి దామోదర్? రాజనర్సింహాను ఆదేశించారు. వాటిపై సమీక్ష చేసి అంబేడ్కర్ జయంతిలోగా మంజూరు చేస్తామని తెలియజేశారు. "మాదిగలు కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీ, ఎమ్మెల్యేలు అవ్వాలి. మీ ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత నాది. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునే వారిని మీరే నిలువరించాలి. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరికుడు పాత్రలు ఇష్టం. కర్ణుడిలా నేనూ మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డాను. నేను కూడా బార్బరికుడిలా బలహీనులైన మాదిగల కోసం కొట్లాడా. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. మీ ఆత్మగౌరవాన్ని కాపాడే బాధ్యత నాది."

### అందరం కలిసి కట్టుగా పనిచేయాలి

అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ రాష్ట్రంలో నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలు, సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరిస్తుందని వివరించారు. జాతి అభివృద్ధికి అంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. తన లాంటి వ్యక్తికి మంత్రిగా బాధ్యతలు ఇచ్చారని అన్నారు.

## అర్హులందరికీ ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి

దీనికోసం లబ్ధిదారుల ఖాతాలో దశల వారీగా రూ.5 లక్షలు జమ చేస్తోంది. ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 17,381 ఇళ్లు మంజూరయ్యాయి. అయితే వాటిలో 13,180 మంది లబ్ధిదారులు ముగ్గు పోసి పునాదులు వేసి నిర్మాణ పనులు ఆరంభించారు. దీనికి సంబంధించిన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. కానీ సుమారు 7 వేల మంది కనీసం పునాదులైనా నిర్మించేందుకు ముందుకు రావడం లేదు. డీఈలు, ఏఈలు క్షేత్రస్థాయికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయినా వారి నుంచి సరైన స్పందన రావడం లేదు. ఈ నేపథ్యంలో ఇళ్లు మంజూరైనా గత ఆరు నెలలుగా పునాదులకు ముగ్గు కూడా పోయని లబ్ధిదారుల జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దీని అధారంగా వాటిని రద్దు చేసి, అర్హుల్లో మరొకరికి లబ్ధి చేకూరేలా చేయాలని ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా పూర్తి స్థాయి ఆదేశాలు రాలేదని గృహ నిర్మాణ శాఖ అధికారులు చెబుతున్నారు.

నిజామాబాద్ జిల్లాలో ఇదీ పరిస్థితి :
మంజూరైన ఇళ్ల సంఖ్య - 17,381
గ్రౌండింగ్ చేసినవి - 13,180
బేస్‌మెంట్ లెవర్ వరకూ చేసినవి - 10,364
రూఫ్ లెవల్ వరకూ పూర్తి చేసినవి - 7,488
స్లాబ్ స్థాయి వరకూ పూర్తి చేసినవి - 5,887
పూర్తయిన ఇళ్లు - 375
ముగ్గు పోయనివి - 4,200
ముగ్గు పోసినా పనులు మొదలు కానివి - 2,800

మార్చి నెల చివరి నాటికి లక్ష గృహ ప్రవేశాలు : ఇప్పటికే ఐదు వేల ఇళ్లలో గృహప్రవేశాలు జరిగాయని ఇటీవల రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్? తెలిపారు. ఈ నెల చివరి నాటికి సుమారు లక్ష ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయించడమే లక్ష్యమని పేర్కొన్నారు. గడిచిన తొమ్మిది నెలల్లో రెండు లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.4,700 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారుల కోసం ఇందిరమ్మ ఇళ్ల యాప్?ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని చెప్పుకొచ్చారు. ఈ పథకానికి సంబంధించిన సమస్యలను లబ్ధిదారులే నేరుగా యాప్? ద్వారా నమోదు చేసే సౌలభ్యం ఉందన్నారు. వివరాలు అప్?లోడ్? చేసిన 15 రోజుల్లోనే ఇళ్ల బిల్లులు చెల్లిస్తున్నట్లుగా వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులకు నాలుగు విడతల్లో నగదు విడుదల చేస్తున్నట్లుగా ఆయన వివరించారు. క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని గౌతమ్ అన్నారు. ఆధార్ అనుసంధానం కావడంతో నిధుల విడుదల మరింత పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ ఉంటుందని చెప్పారు. మధ్య తరగతి వారికోసం ప్రత్యేక పాలసీ తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. ఇలాంటి వారికోసం పట్టణాల్లో స్థలాలను గుర్తిస్తున్నారని అన్నారు. మధ్యతరగతి ప్రజలకోసం లాభాపేక్ష లేకుండా సగం ధరకే ఇళ్లు నిర్మించేందుకు కొత్త పాలసీని తీసుకువస్తున్నట్లుగా గౌతమ్ వివరించారు.

## విధేయతకు పెద్ద పీట

**మహబూబ్ నగర్ :** కాంగ్రెస్ పార్టీలో 'హైకమాండ్' అంటే ఒకప్పుడు అది ఒక భయం, ఒక భక్తి. కానీ తెలంగాణలో మాత్రం ఇప్పుడు సీన్ మారింది. అప్పట్లో వైఎస్సార్ తన ఆత్మబంధువు కేవీపీ కోసం అధిష్ఠానాన్ని ఎలా ఒప్పించేవారో.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే రూట్ మ్యాప్ ఫాలో అవుతున్నట్లు కనిపిస్తోంది.పాపం ప్రియాంక గాంధీ గారు ఎంతో ఆశగా వంశీచంద్ రెడ్డి పేరును సిఫార్సు చేశారట. "మా వంశీకి ఒక అవకాశం ఇవ్వండి" అని ఆమె కోరితే.. "లేదు మేడమ్, మా 'వేం' ఉంటేనే మాకు క్షేమం" అని రేవంత్ రెడ్డి మొండికేసినట్లు సమాచారం. మొత్తానికి అధిష్ఠానం పట్టును రేవంత్ తన 'పట్టు'దలతో సడలించారు. ఢిల్లీ పెద్దల మాట నెగ్గకపోయినా, రేవంత్ మాట నెగ్గడంతో గాంధీ భవన్‌లో ఇప్పుడు కొత్త నినాదం వినిపిస్తోంది: "హైకమాండ్ ఇచ్చేది బి-ఫామ్ మాత్రమే.. అభ్యర్థిని తేల్చేది మాత్రం రేవంత్ అన్నే!"ఇక అభ్యర్థుల ఎంపిక చూస్తే.. కాంగ్రెస్ పార్టీకి కోర్టుల్లో కష్టమొచ్చినా, పొలిటికల్ కోర్టులో తలనెప్పి వచ్చినా గుర్తొచ్చే ఏకైక పేరు అభిషేక్ మను సింఘ్వీ. ఆయనకు సీటు ఇవ్వకపోతే కాంగ్రెస్ ఫైళ్లు కదిలేలా లేవు, అందుకే ఆయనకు మళ్ళీ 'పెద్దల సభ' టికెట్ ఖరారైంది. కానీ అసలు కిక్కు ఇచ్చింది మాత్రం వేం నరేందర్ రెడ్డి ఎంపికే!రేవంత్ రెడ్డి కష్టాల్లో ఉన్నా, కారాగారంలో ఉన్నా వెన్నంటి ఉన్నందుకు నరేందర్ రెడ్డికి 'రాజ్య'యోగం పట్టింది. రెడ్డి కోటాకే పట్టం కట్టింది. "అన్నీ వేరే వాళ్ళకే ఇస్తున్నారు.. మా వాళ్ళ సంగతేంటి?" అని రేవంత్ వేసిన రెడ్డి కార్డు ముందు ప్రియాంక గాంధీ మార్కు పాలిటిక్స్ కూడా పని చేయలేదు.అసెంబ్లీలో ప్రతిపక్షం బిఆర్ఎస్ పరిస్థితి 'సైలెంట్ మోడ్'లో ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థులకు పోలింగ్ అవసరం లేకుండానే గెలుపు ఖాయమైపోయింది. నామినేషన్ వేయడమే ఆలస్యం.. గెలుపు గుర్రాలు రెడీ!ఢిల్లీలో చక్రం తిప్పే పెద్దల ముందు, తెలంగాణ 'రీజనల్' చక్రం గట్టిగా తిరిగింది. వంశీచంద్ రెడ్డికి ప్రియాంక హస్తం ఉన్నా.. వేం నరేందర్ రెడ్డికి మాత్రం రేవంత్ 'మస్తీ' తోడైంది!

## సంపాదకీయం

# నిజం నిప్పులాంటిది.. నివేదికలే సాక్ష్యం!

కలియుగ వైకుంఠంగా వాసికెక్కిన తిరుమల పుణ్య క్షేత్రంలో గత ఐదేళ్ల పాలనలో జరిగిన ఘోర అపచారం కోట్లాది మంది హిందువుల గుండెల్లో మంటలు రేపింది. శ్రీవారి ప్రసాదం అంటే కేవలం తినే పదార్థం కాదు, అది భక్తుల నమ్మకం, పరమ పవిత్రం. అటువంటి ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ల్యాబ్ రిపోర్టుల ద్వారా తేలడం నాగరిక సమాజం తలదించుకోవాల్సిన విషయం. తిరుమలలో జరిగిన ఈ మహా పాపంపై పశ్చాత్తాపం చెందాల్సింది పోయి, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు చేస్తున్న బుకాయింపులు భక్తుల మనోభావాలను మరింత గాయ పరుస్తున్నాయి. భక్తుల మనోభావాలతో ఆడుకుంటూ, తప్పు చేసి కూడా సమర్థించుకోవడం అనేది మరింత దారుణం. వైసీపీ నాయకుల బుకాయింపులు చెల్లవు.. వారు చేసింది మహాప రాధం. కల్తీ లడ్డు అనే ఆరోపణలు వచ్చినప్పుడు మొదటగా సంబంధిత అధికారులు పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షలకు పంపారు. నెయ్యి నాణ్యత ఏమిటి? ఉపయోగించిన పదార్థాలు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా? అన్న విషయాలు ల్యాబ్ పరీక్షల ద్వారా నిర్ధారించబడ్డాయి. ఈ పరీక్షల నివేదికలు స్పష్టంగా చెబు తున్న విషయం ఏమిటంటే అభిప్రాయాలు కాదు, నివేదికలే నిజాలకు అద్దం పడుతున్నాయి.. గుజరాత్‌లోని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) ఇచ్చిన నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు లార్డ్, చేప నూనె ఉన్నాయని శాస్త్రీయంగా నిరూపితమైంది. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీ సృష్టించిన రిపోర్ట్ కాదు.. భక్తులు, పోటు కార్మికులు చేసిన ఫిర్యాదుల మేరకు టీటీడీకి సరఫరా చేస్తున్న నెయ్యి ట్యాంకర్ల నుంచి 2024 జులై 16, 23 తేదీల్లో నమూనాలు తీసి సీల్డ్ కవర్లో ఎన్డీబీ–సీఏఎల్ఎఫ్ ల్యాబ్‌కి పంపగా, టీటీడీకి సరఫరా చేసే నెయ్యిలో వనస్పతి, జంతు కొవ్వుతో కల్తీ చేసినట్లు ల్యాబ్ నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగానే కేసు నమోదు చేసి సిట్ విచారణకు ఆదేశించింది కూటమి ప్రభుత్వం. పామోలిన్, ఇతర రసాయనాలతో తయారు చేసిన 60 లక్షల కిలోల నెయ్యి అనే పదార్థాన్ని డెయిరీలు సరఫరా చేశాయని.. దానితోనే 20 కోట్ల లడ్డూలు తయారు చేసినట్లు, అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న కల్తీ నెయ్యి సరఫరాదారుల్ని బెదిరించి వసూళ్ల కు పాల్పదినట్లు కూడా సిట్ విచారణలో వెల్లడైంది. కానీ సాక్ష్యాలు కళ్లముందు కనిపిస్తున్నా, వైసీపీ నాయకులు ఇది డైవర్షన్ పాలిటిక్స్ అనడం బాధ్యతా రాహిత్యం. చేసిన తప్పును ఒప్పుకోలేక, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి దేవుడిపైనే నిందలు వేయడం ఎంతవరకు సమంజసం? దీనిని రాజకీయ కోణంలో చూస్తూ తప్పించు కోవాలని చూస్తున్నారు.. కానీ ఇది రాజకీయాలకు అతీతమైన అంశం. ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి, తన హయాంలో జరిగిన ఈ ఘోర అపచారానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. కల్తీ నెయ్యి వెనుక కుట్రలు, నివేదికలు వెనుక ఉన్న భయంకరమైన నిజాలు నెయ్యి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చేలా నిబంధనలు సడలిస్తూ కొనుగోలు కమిటీ సిఫారసు చేసింది. పామోలిన్, పామ్ కెర్నల్ ఆయిల్, బీటా కెరోటిన్, ఫ్లేవరింగ్ ఏజెంట్ల వంటి ఇతర రసాయనాలు ఉపయోగించి నెయ్యిని పోలి ఉండే రసాయనం తయారు చేసారని, ఇది నేరపూరిత కుట్రగా సిట్ తేల్చింది. శాస్త్రీయ నివేదికలు కల్తీ లడ్డు పాపాన్ని సాక్ష్యాలతో సహా బయట పెట్టాయి. వైసీపీ వారు చేసిన తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఆధునిక సాంకేతికత, ల్యాబ్ నివేది కల ముందు అబద్ధాలు నిలవ లేవు.. అపవిత్ర పాలనలో అపచారాలు ఎన్నో, వైసీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచే తిరుమల బోర్డు టీటీడీ నియామకాల్లో రాజకీయ జోక్యం మితిమీరిపోయింది. ధార్మిక చింతన లేని వ్యక్తులకు పగ్గాలు అప్పగించడం వల్లనే ఈ రోజు ఇలాంటి దుస్థితి దాపురించింది. నెయ్యి కొనుగోలు ప్రక్రియలో నాణ్యత కంటే కమీషన్లకే ప్రాధాన్యత ఇచ్చారన్నది బహిరంగ రహస్యం. గత ప్రభుత్వం అనుసరించిన రివర్స్ టెండరింగ్ విధానం, తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేస్తామన్న కంపెనీలను ప్రోత్సహించడం వెనుక ఉన్న మతలబు ఏమిటి? కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేసి కోట్లాది మంది హిందువుల మతాచారాలను భ్రష్టు పట్టించిన ఈ చర్యను కేవలం పొరపాటుగా చూడలేం, ఇది ఒక వ్యవస్థీకృత నేరం అని చెప్పాలి. ఈ మహా పాపానికి కారకులైన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించబడాలి. అప్పుడే భవిష్యత్తులో ఇలాంటి సాహసాలు ఎవరూ చేయలేరు.. నివేదికల రూపంలో బయటపడిన ఈ నిజాలు ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలి.

# వైద్యరంగానికి బసవపట్నం కృషి

భారతదేశంలో ఆధునిక వైద్య విజ్ఞానం అభివృద్ధి చెందడంలో అనేక మంది వైద్యులు, పరిశోధకులు, విద్యావేత్తలు తమ జీవితాలను అంకితం చేశారు. ఆ మహనీయుల సరసన గౌరవంగా నిలిచే పేరు డాక్టర్ బసవపట్నం నారాయణ బాలకృష్ణారావు. శస్త్రచికిత్స రంగంలో ఆయన చేసిన సేవలు భారత వైద్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. వైద్యుడిగా, ఉపాధ్యాయుడిగా, పరిశోధకుడిగా, రచయితగా ఆయన చూపిన ప్రతిభ, సమర్పణ, దూరదృష్టి భారత వైద్యరంగ అభివృద్ధికి కీలకంగా మారాయి. తన సుదీర్ఘ వైద్య జీవితంలో ఆయన శస్త్రచికిత్సలో అనేక కొత్త పద్ధతులను ప్రవేశపెట్టి, వైద్య విద్యకు కొత్త దిశానిర్దేశం చేశారు. వైద్య సేవలు సమాజానికి సేవ అనే భావనను ఆచరణలో చూపించిన మహనీయుల్లో బాలకృష్ణారావు ప్రముఖులు. బసవపట్నం నారాయణ బాలకృష్ణారావు 1910 జనవరి 21న కర్ణాటక రాష్ట్రంలోని రామనగర జిల్లాలోని చన్నపట్న పట్టణంలో జన్మించారు. ఆయన కుటుంబంలో వైద్య సంప్రదాయం ఉండటం ఆయన జీవితాన్ని వైద్య రంగం వైపు మళ్లించింది. ఆయన తండ్రి డాక్టర్ బి.కె.నారాయణరావు ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు. బెంగళూరులోని మింటో కంటి ఆసుపత్రి స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారు. వైద్య సేవల పట్ల తండ్రికి ఉన్న నిబద్ధత చిన్ననాటి నుంచే బాలకృష్ణారావుపై ప్రభావం చూపింది. చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచిన ఆయనలో వైద్య విద్య పట్ల ఆసక్తి పెరిగింది. ప్రాథమిక మరియు మధ్య విద్యను మైసూరులో పూర్తి చేసిన బాలకృష్ణారావు తరువాత ముంబై విశ్వవిద్యాలయంలో వైద్య విద్యను అభ్యసించారు. అక్కడ వైద్యశాస్త్రంలో పట్టభద్రుడైన ఆయన మరింత ఉన్నత విద్య కోసం ఇంగ్లాండ్‌కు వెళ్లారు. ఆ కాలంలో విదేశీ విద్య ఎంతో కఠినమైనదిగా, ఖర్చుతో కూడుకున్నదిగా ఉండేది. అయినప్పటికీ తన కృషి, పట్టుదలతో ఆయన ఇంగ్లాండ్‌లో ప్రసిద్ధి గాంచిన శస్త్రచికిత్సా విద్యను అభ్యసించారు. 1936లో ఓఖీఆ పట్టా, 1937లో ఈఖీఆ పట్టాలను సంపాదించి శస్త్రచికిత్సలో నైపుణ్యం సాధించారు. ఈ విద్యాభ్యాసం ఆయనకు అంతర్జాతీయ స్థాయి వైద్య పరిజ్ఞానాన్ని అందించింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత ఆయన వైద్య సేవలను ప్రారంభించారు. 1940లో మైసూర్ మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఆయన వైద్య బోధనా జీవితాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు శస్త్రచికిత్సను బోధించే విషయంలో ఆయన ప్రత్యేకమైన పద్ధతులను అవలంబించారు. శస్త్రచికిత్స అనేది కేవలం సిద్ధాంత జ్ఞానం కాదు, అనుభవంతో కూడిన కళ అని ఆయన నమ్మకం. అందుకే వైద్య విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన బోధనా విధానం వల్ల అనేక మంది విద్యార్థులు నిపుణులైన శస్త్రవైద్యులుగా ఎదిగారు. 1945లో మైసూర్ మెడికల్ కాలేజీలోనే శస్త్రచికిత్స విభాగానికి ప్రొఫెసర్‌గా మరియు విభాగాధిపతిగా నియమితులయ్యారు. అక్కడ ఆయన వైద్య విద్యను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేశారు. శస్త్రచికిత్సా విభాగంలో ఆధునిక పరికరాల వినియోగాన్ని ప్రోత్సహించారు. రోగుల చికిత్సలో నూతన విధానాలను ప్రవేశపెట్టారు. ఈ కాలంలో ఆయన వైద్య సేవలు మాత్రమే కాకుండా విద్యా రంగంలోనూ విశేష గుర్తింపు పొందారు. 1947లో గ్వాలియర్‌లోని గజర రాజా మెడికల్ కాలేజీలో చేరిన బాలకృష్ణారావు అక్కడ దాదాపు రెండు దశాబ్దాలపాటు సేవలందించారు. ప్రొఫెసర్‌గా, తరువాత డీన్‌గా పనిచేస్తూ వైద్య విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆ కాలంలో భారతదేశంలో వైద్య విద్య అభివృద్ధి దశలో ఉండేది. శిక్షణా సదుపాయాలు పరిమితంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో బాలకృష్ణారావు తన దూరదృష్టితో విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించే విధంగా పాఠ్యపద్ధతులను రూపొందించారు. ఆసుపత్రి సేవలు, వైద్య విద్య, పరిశోధనల మధ్య సమన్వయం సాధించడానికి ఆయన కృషి చేశారు. 1964లో ఆయన ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో శస్త్రచికిత్స విభాగానికి ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా నియమితులయ్యారు. దేశంలో అత్యున్నత వైద్య సంస్థగా గుర్తింపు పొందిన ఈ సంస్థలో ఆయన చేసిన సేవలు ఎంతో కీలకమైనవి. అక్కడ ఆయన శస్త్రచికిత్స విభాగాన్ని మరింత అభివృద్ధి చేశారు. శస్త్రచికిత్సలో శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యం ఇచ్చారు. వైద్య విద్యార్థులు, యువ వైద్యులు పరిశోధనలకు ఆసక్తి చూపేలా ప్రోత్సహించారు. ఆయన నాయకత్వంలో అనేక పరిశోధనా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. శస్త్రచికిత్సలో ఆయన చేసిన పరిశోధనలు విశేష ప్రాధాన్యం పొందాయి. ముఖ్యంగా న్యూరోసైన్సెస్, మూత్రపిండ సంబంధిత వ్యాధులు, కాలేయ వ్యాధులపై ఆయన పరిశోధనలు చేశారు. శిశువుల్లో కనిపించే ప్రాథమిక కాలేయ క్యాన్సర్‌పై ఆయన చేసిన పరిశోధనలు అంతర్జాతీయ వైద్య వర్గాలలో చర్చనీయాంశమయ్యాయి. "ప్రైమరీ కార్సినోమా ఆఫ్ లివర్ ఇన్ ఇన్ఫెన్సీ" అనే అంశంపై ఆయన చేసిన అధ్యయనం వైద్య ప్రపంచంలో గుర్తింపు పొందింది. వైద్య రంగంలో కొత్త చికిత్సా విధానాల అభివృద్ధికి ఆయన పరిశోధనలు తోడ్పడ్డాయి. డాక్టర్ బాలకృష్ణారావు ఒక గొప్ప రచయిత కూడా. శస్త్రచికిత్స, వైద్య విద్య, వైద్య విధానాలపై ఆయన అనేక శాస్త్రీయ వ్యాసాలు రాశారు. దేశ విదేశాల్లో వెలువడే వైద్య పత్రికల్లో ఆయన రచనలు ప్రచురితమయ్యాయి. శస్త్రచికిత్సలోని క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించడం ఆయన ప్రత్యేకత. వైద్య విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే పాఠ్యగ్రంథాలను కూడా రచించారు. ఆయన రచనలు ఇప్పటికీ వైద్య రంగంలో ఉపయోగపడుతున్నాయి. వైద్య విద్యలో శిక్షణకు ఆయన అత్యంత ప్రాధాన్యం ఇచ్చేవారు. వైద్య విద్యార్థులు ప్రారంభ దశ నుంచే శస్త్రచికిత్సా పద్ధతులను నేర్చుకోవాలని ఆయన భావించేవారు. అందుకే యువ వైద్యులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రిలో ప్రత్యక్షంగా శస్త్రచికిత్సలను చూపిస్తూ విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించారు. ఈ విధానం వల్ల ఆయన శిష్యుల్లో అనేక మంది తరువాత ప్రముఖ శస్త్రవైద్యులుగా ఎదిగారు. వైద్య రంగంలో సంస్థాగత అభివృద్ధికి కూడా బాలకృష్ణారావు కృషి చేశారు. అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా అనే ప్రముఖ వైద్య సంఘానికి ఆయన అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సంఘం ద్వారా దేశవ్యాప్తంగా శస్త్రచికిత్స వైద్యులకు శిక్షణా కార్యక్రమాలు, శాస్త్రీయ సమావేశాలు నిర్వహించబడ్డాయి. వైద్య పరిశోధనలను ప్రోత్సహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అనేక గౌరవాలు లభించాయి. 1945లో ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోగా ఎన్నికయ్యారు. 1971లో భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేసి సత్కరించింది. వైద్య రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు ఇది గొప్ప గుర్తింపుగా నిలిచింది. తరువాత కాలంలో అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆయనకు గౌరవాలు లభించాయి. ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ సభ్యత్వం పొందడం ఆయన ప్రతిభకు నిదర్శనం. 1972లో ఎఐఐఎంఎస్ నుండి పదవీ విరమణ చేసిన తరువాత కూడా ఆయన వైద్య సేవలను ఆపలేదు. 1975లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌లో సైంటిస్ట్ ఎమెరిటస్‌గా పనిచేశారు. తరువాత ఇండోర్‌లోని చోయిత్‌రామ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో సేవలందించారు. వృద్ధాప్యంలో కూడా ఆయన పరిశోధన, వైద్య సేవలను కొనసాగించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. తన జీవితాంతం వైద్య రంగ అభివృద్ధి కోసం కృషి చేసిన బాలకృష్ణారావు 1995 మార్చి 7న 85 సంవత్సరాల వయసులో పరమపదించారు. ఆయన మరణం భారత వైద్య రంగానికి తీరని లోటుగా భావించబడింది. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా సంస్థ 2000 సంవత్సరంలో "డాక్టర్ బాలకృష్ణారావు ఒరేషన్" అనే వార్షిక ఉపన్యాసాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సంవత్సరం ప్రముఖ వైద్యులను సత్కరించడం జరుగుతోంది. డాక్టర్ బసవపట్నం నారాయణ బాలకృష్ణారావు జీవితం భారత వైద్యరంగానికి ఆదర్శంగా నిలిచింది. శస్త్రచికిత్సలో ఆయన చేసిన పరిశోధనలు, వైద్య విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి, వైద్య సేవల పట్ల ఆయన చూపిన నిబద్ధత సమాజానికి స్ఫూర్తిదాయకం. వైద్యుడు కేవలం రోగాలను నయం చేసే వ్యక్తి మాత్రమే కాకుండా సమాజానికి మార్గదర్శకుడిగా ఉండాలని ఆయన జీవితం చెబుతోంది. ఆయన వారసత్వం నేటి వైద్య ప్రపంచంలో కూడా ప్రేరణగా నిలుస్తోంది. భారతదేశంలో శస్త్రచికిత్స రంగ అభివృద్ధిలో ఆయన పాత్ర అమూల్యమైనది. వైద్య విద్యార్థులకు, యువ వైద్యులకు ఆయన జీవితం ఒక మార్గదర్శక దీపంలా నిలిచింది. సేవాభావం, పరిశోధనా దృక్పథం, విద్యా పరమైన కృషి ? ఈ మూడు లక్షణాల సమన్వయం డాక్టర్ బాలకృష్ణారావు వ్యక్తిత్వంలో స్పష్టంగా కనిపిస్తుంది. భారత వైద్య రంగ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. శస్త్రసాధనకు అంకితమైన ఆయన జీవితం భవిష్యత్ తరాల వైద్యులకు స్ఫూర్తి ప్రసాదిస్తూ చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.

# దేశం గర్వించదగిన ఖగోళ భౌతిక శాస్త్రవేత్త?

భారతదేశంలో ఆధునిక ఖగోళ భౌతిక శాస్త్ర పరిశోధనకు పునాది వేసిన ప్రముఖ శాస్త్రవేత్తలలో అప్పడవేదుల లక్ష్మీనారాయణ పేరు గౌరవప్రదంగా నిలుస్తుంది. శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ప్రతిభ, అంకితభావం కలిసిన అరుదైన వ్యక్తిత్వంగా ఆయన భారతీయ విజ్ఞాన చరిత్రలో చిరస్మరణీయుడయ్యారు. ముఖ్యంగా సౌర భౌతిక శాస్త్రం, నక్షత్రాల వర్ణపట విశ్లేషణ, ఖగోళ పరిశీలనా పరికరాల అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చేసిన కృషి భారత ఖగోళ శాస్త్రానికి కొత్త దిశను నిర్దేశించింది. కొడైకెనాల్ సౌర పరిశోధనా కేంద్ర అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్ర భారత ఖగోళ విజ్ఞాన చరిత్రలో ఒక కీలక అధ్యాయంగా నిలిచింది. అప్పడవేదుల లక్ష్మీనారాయణ 1887లో తూర్పుగోదావరి జిల్లాలోని అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు అప్పడవేదుల వ్యాసులు, మహాలక్ష్మి దంపతులు. చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్రాలపై అతీతమైన ఆసక్తి చూపిన లక్ష్మీనారాయణ, చదువులోనే కాకుండా పరిశోధనాత్మక ఆలోచనలో కూడా ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. గ్రామీణ వాతావరణంలో పెరిగినా, ప్రపంచ విజ్ఞానాన్ని అందిపుచ్చు కోవాలనే తపన ఆయనలో చిన్నప్పటినుంచే స్పష్టంగా కనిపించింది. ప్రాథమిక విద్యను కొత్తపేట ఉన్నత పాఠశాలలో పూర్తి చేసిన ఆయన, అనంతరం రాజమండ్రిలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బి.ఎ. చదివారు. 1910లో ఆ విద్యను విజయవంతంగా పూర్తిచేసి, తరువాత భౌతిక శాస్త్రంపై మరింత లోతైన అధ్యయనం చేయాలనే సంకల్పంతో మద్రాసు విశ్వవిద్యాలయంలో ప్రవేశించారు. 1914లో భౌతిక శాస్త్రంలో ఎం.ఎ. పట్టా పొందారు. ఆ కాలంలో భారత దేశంలో శాస్త్ర పరిశోధనలకు తగిన వసతులు పరిమితంగా ఉన్నప్పటికీ, ఆయనలోని పరిశోధనాసక్తి తగ్గలేదు. తరువాత విజయనగరం మహారాజా కళాశాలలో ఉపన్యాసకుడిగా పనిచేస్తూ విద్యార్థులకు విజ్ఞానశాస్త్రంపై ఆసక్తిని పెంపొందించారు. అదే సమయంలో ఆయనకు ఉన్నత శాస్త్రీయ పరిశోధన చేయాలనే సంకల్పం మరింత బలపడింది. ఈ సంకల్పమే ఆయనను ఇంగ్లండ్‌కు తీసుకెళ్లింది. లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో డాక్టరేట్ పూర్తి చేసి ఖగోళ భౌతిక శాస్త్ర పరిశోధనలో మరింత లోతుగా ప్రవేశించారు. ఆ కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఖగోళ పరిశోధన వేగంగా అభివృద్ధి చెందుతోంది. నక్షత్రాల నిర్మాణం, సూర్యుని స్వభావం, అంతరిక్షంలోని మూలకాల స్వరూపం వంటి అంశాలు శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో లక్ష్మీనారాయణ చేసిన పరిశోధనలు భారతదేశాన్ని అంతర్జాతీయ ఖగోళ శాస్త్ర రంగంలో నిలబెట్టాయి. భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత ఆయన కొడైకెనాల్‌లోని సౌర పరిశోధనా కేంద్రంలో సేవలు ప్రారంభించారు. తమిళనాడులోని కొడైకెనాల్ పర్వత ప్రాంతంలో ఉన్న ఈ పరిశోధనా కేంద్రం భారత ఖగోళ పరిశోధనలో ప్రముఖ స్థానం కలిగినది. ఇక్కడ పనిచేస్తూ ఆయన సూర్యుని నిర్మాణం, వాతావరణం, శక్తి ఉద్గారాలు, సౌర మచ్చలు వంటి అంశాలపై లోతైన పరిశోధనలు చేశారు. సూర్యుని వర్ణపట విశ్లేషణ ఆయన పరిశోధనల్లో అత్యంత ప్రాధాన్యం పొందిన అంశం. సూర్యుని నుండి వచ్చే కాంతిని ప్రత్యేక పరికరాల సహాయంతో విభజించి పరిశీలించడం ద్వారా సూర్యుని వాతావరణంలో ఉన్న మూలకాలను గుర్తించే విధానాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ రంగంలో లక్ష్మీనారాయణ చేసిన పరిశోధనలు అత్యంత ప్రాముఖ్యత పొందాయి. ఆయన సౌర వర్ణపటంలోని వివిధ స్పెక్ట్రల్ లైన్లను విశ్లేషించి సూర్యుని వాయుమండల నిర్మాణం గురించి విలువైన వివరాలను వెలికితీశారు. సూర్యుని ఉపరితలంపై కనిపించే సౌర మచ్చలు, సౌర జ్వాలలు, సౌర మబ్బులు వంటి పరిణామాలపై ఆయన చేసిన పరిశోధనలు అంతర్జాతీయ శాస్త్రవేత్తల ప్రశంసలను అందుకున్నాయి. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రత మార్పులు, వాతావరణ స్థితిగతులు, కాంతి ఉద్గారాల స్వభావం వంటి అంశాలను ఆయన సూక్ష్మంగా పరిశీలించారు. ఈ పరిశోధనలు తరువాతి తరం ఖగోళ శాస్త్రవేత్తలకు మార్గదర్శకంగా నిలిచాయి. సూర్యుని వర్ణపట విశ్లేషణ ద్వారా హైడ్రోజన్, హీలియం వంటి మూలకాల ఉనికి గురించి శాస్త్రీయ ఆధారాలను సమర్థంగా వివరించడంలో ఆయన పాత్ర విశేషమైనది. అంతేకాకుండా నక్షత్రాల వర్ణపటాలపై చేసిన పరిశోధనలు కూడా ఖగోళ భౌతిక శాస్త్ర అభివృద్ధికి మేలుచేశాయి. నక్షత్రాల ఉష్ణోగ్రత, రసాయనిక నిర్మాణం, పరిణామ ప్రక్రియలను అర్థం చేసుకోవడంలో ఆయన చేసిన పరిశోధనలు విశేషంగా ఉపయోగ పడ్డాయి. నక్షత్రాల వర్ణపటాలలో కనిపించే ప్రత్యేక రేఖలను విశ్లేషించి అవి ఏ మూలకాల ఉనికిని సూచిస్తాయో ఆయన అధ్యయనం చేశారు. ఈ పరిశోధనలు నక్షత్రాల నిర్మాణాన్ని అర్థం చేసుకోవడంలో శాస్త్రవేత్తలకు సహాయపడ్డాయి. అంతరిక్షంలోని నక్షత్ర సమూహాల పరిణామం గురించి శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో కూడా ఆయన కృషి ప్రముఖమైనది. ఖగోళ పరిశోధనకు అవసరమైన పరికరాల అభివృద్ధి విషయంలో కూడా లక్ష్మీనారాయణ విశేష కృషి చేశారు. పరిశీలనా పరికరాల నాణ్యత మెరుగు పడితేనే ఖచ్చితమైన పరిశోధనలు సాధ్యమవుతాయని ఆయన నమ్మకం. అందువల్ల కొడైకెనాల్ పరిశోధనా కేంద్రంలో ఉన్న సౌర స్పెక్ట్రోగ్రాఫ్ పరికరాలను ఆధునీకరించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఈ ఆధునీకరణ వల్ల సూర్యుని వర్ణపట పరిశోధనలు మరింత ఖచ్చితంగా నిర్వహించే అవకాశం లభించింది. భారత దేశంలో ఖగోళ పరిశోధనను సంస్థాగతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆయన నిరంతరం కృషి చేశారు. భారత ఖగోళ పరిశోధన అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన కలగన్నారు. ఈ దిశగా శాస్త్రవేత్తలను ప్రోత్సహించడం, పరిశోధన వాతావరణాన్ని మెరుగుపరచడం వంటి పనుల్లో కూడా ఆయన ముఖ్య పాత్ర పోషించారు. ఆయన చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం 1957లో పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. ఇది భారతదేశంలో శాస్త్రవేత్తలకు లభించే అత్యున్నత గౌరవాలలో ఒకటి. ఆయన ప్రతిభకు గుర్తింపుగా భారత జాతీయ సైన్స్ అకాడమీ ఫెలోగా ఎంపికయ్యారు. అలాగే లండన్‌లోని భౌతికశాస్త్ర సంస్థ ఫెలోగా కూడా ఎన్నికయ్యారు. తిరువాన్కూరు మహారాజా వారు ప్రదానం చేసిన "కర్జన్ స్మారక బహుమతి" ఆయన శాస్త్రీయ ప్రతిభకు మరో గుర్తింపుగా నిలిచింది. భారత సైన్స్ కాంగ్రెసులో భౌతిక శాస్త్ర విభాగానికి అధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. శాస్త్రవేత్తగా మాత్రమే కాకుండా విజ్ఞాన పరిపాలనలో కూడా ఆయన సమర్థత చూపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్ సభ్యునిగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా తన ఆలోచనలను పంచుకున్నారు. అంతర్జాతీయ ఖగోళ శాస్త్ర సమాజం కూడా ఆయన కృషిని గౌరవించింది. చంద్రుని ఉపరితలంపై ఉన్న ఒక బిలానికి "లక్ష్మీనారాయణ" అనే పేరు పెట్టడం ఆయనకు లభించిన అరుదైన గౌరవం. ఇది ఆయన చేసిన పరిశోధనలు ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టిలో ఎంత ప్రాధాన్యం పొందాయో తెలియజేస్తుంది. 1973 మార్చి 7న అప్పడవేదుల లక్ష్మీనారాయణ పరమపదించారు. అయితే ఆయన చేసిన పరిశోధనలు కాలాన్ని దాటి నేటికీ శాస్త్ర ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. భారతదేశంలో ఖగోళ భౌతిక శాస్త్ర అభివృద్ధికి ఆయన వేసిన పునాది తరువాతి తరాల శాస్త్రవేత్తలకు బలమైన ప్రేరణగా నిలిచింది. కొడైకెనాల్ సౌర పరిశోధనా కేంద్రం అభివృద్ధి చెందడంలో ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తించదగినది. ఆయన కాలంలో ప్రారంభమైన పరిశోధనా సంప్రదాయం తరువాతి దశల్లో మరింత విస్తరించి భారతదేశాన్ని అంతర్జాతీయ ఖగోళ పరిశోధనలో ఒక ప్రముఖ కేంద్రంగా నిలబెట్టింది. భారతదేశంలో శాస్త్ర పరిశోధనకు స్వదేశీ ప్రతిభ ఎంత గొప్పదో అప్పడవేదుల లక్ష్మీనారాయణ జీవితం మనకు స్పష్టంగా తెలియజేస్తుంది. సాధారణ గ్రామంలో జన్మించి ప్రపంచ ఖగోళ శాస్త్ర వేదికపై భారతదేశాన్ని నిలబెట్టిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకం. విజ్ఞానంపై ఆసక్తి, పరిశోధనపై నిబద్ధత, దేశాభివృద్ధి పట్ల అంకితభావం కలిసినప్పుడు సాధారణ మనిషి కూడా అసాధారణ శిఖరాలను అధిరోహించగలడని ఆయన జీవిత గాథ చాటి చెబుతుంది. భారత ఖగోళ భౌతిక శాస్త్ర చరిత్రలో అప్పడవేదుల లక్ష్మీనారాయణ పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. సూర్యుని రహస్యాలను అన్వేషించిన ఆ మహానుభావుడు భారత విజ్ఞాన సంపదకు అందించిన సేవలు శాశ్వతంగా నిలిచే ఆభరణాలు. శాస్త్రానికి ఆయన అంకితమైన జీవితం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తూ దేశం గర్వించదగిన వారసత్వంగా నిలిచిపోతుంది.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**అగ్నిధార న్యూస్ ,( రామగుండం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సన్నాహక సమావేశంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అమలు కానున్న 99 రోజుల కార్యాచరణలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా సమగ్ర దిశానిర్దేశం చేశారు. ఈ ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, భద్రతా చర్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, పిల్లల రక్షణ, డ్రగ్స్‌కు వ్యతిరేక అవగాహన, విద్యాభివృద్ధి, యువత--క్రీడల



ప్రోత్సాహం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నేతలు పేర్కొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు

**పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులుసమాజం కలిసి పని చేయాలి**

**టూటౌన్ సిఐ ప్రసాదరావు**

**అగ్నిధార ఏన్యూస్ గోదావరిఖని/** 8ఇంక్లైన్ కాలనీ ఫిబ్రవరి6 రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలో పిల్లల భద్రత,సంరక్షణతో పాటు మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్ మరియు యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలను పోలీస్ అధికారులు శుక్రవారం రోజు నిర్వహించారు. సమాజంలో చిన్నారులపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, వేధింపులు,అలాగే యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.అధికారులు మాట్లాడుతూ... పిల్లల భద్రత మరియు మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలకు చిన్నారుల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన సూచనలు తెలియజేశారు. పిల్లలు ఎలాంటి ప్రమాద పరిస్థితులనుఎదుర్కొన్నప్పుడు ఎలా స్పందించాలి, అపరిచిత వ్యక్తుల నుండి ఎలా జాగ్రత్త పడాలి, ఆన్‌లైన్‌లో ఎదురయ్యే మోసాలు మరియు సైబర్ ప్రమాదాల నుండి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.అదే విధంగా యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్యసమస్యలు, కుటుంబ మరియు సామాజిక సమస్యలగురించివివరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు సమాజానికి కలిగే నష్టాన్ని కూడా వివరించారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని,సూచించారు.పిల్లల భద్రత కోసం




తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. చిన్నారులపై ఏవైనా అనుమానాస్పద సంఘటనలుగ మనించినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని,అలాగే మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకుతెలియజేయా లనిసూచించారు. ఈకార్యక్రమం లోఅధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశాన్ని ప్రేమించండి - సమాజానికి సేవ చేయండి

**నేతాజీ సుభాస్ చంద్రబోస్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించండి సమాజానికి సేవ చేయండి మీరు నాకు రక్తం ఇస్తే - నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం యువతను ఉద్యమంలోకి తీసుకొచ్చిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేతల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యుడని,ఆయన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు, నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చారని, ఆయన ఆశయాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని,దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.అలాగే మిత్ర ఫౌండేషన్ వారు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తమ సేవా కార్యక్రమాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ విజయవంతంగా తమ 100 కార్యక్రమాలు పూర్తి చేసుకొని యువతకు స్ఫూర్తిగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాశీ కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినంద నీయం అని మిత్ర ఫౌండేషన్ కార్యక్రమాలు ఇంకా










పెద్ద ఎత్తున ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ ఫౌండేషన్ సభ్యులకు తన అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి,అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత మరియు మిత్ర ఫౌండేషన్ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీలో ప్రతిభ చాటిన గుడెల్లి సృజన

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**



యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఐఏఎస్‌కు ఎంపికైన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు/సెంటనరి కాలనీకి చెందిన గుడెల్లి సృజనకు పలువురు అభినందనలు తెలియజేశారు. పద్మశాలి సంఘానికి చెందిన సింగరేణి ఉద్యోగి గుడెల్లి రాజేశం--రాణి దంపతుల కుమార్తె సృజన 2025 ఆగస్టులో నిర్వహించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో రాత పరీక్షలో అర్హత సాధించారు. అనంతరం 2026 ఫిబ్రవరి 27న జరిగిన పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)లో విజయం సాధించి తుది ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 55వ ర్యాంక్ సాధించారు. మొత్తం 958 మంది ఎంపికైన అభ్యర్థుల జాబితాలో ఆమె చోటు దక్కించుకున్నారు. ఇంతకుముందు నిర్వహించిన గ్రూప్--1 పరీక్షల్లో కూడా ప్రతిభ కనబరిచిన సృజన 35వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికై ప్రస్తుతం తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి కృషి, పట్టుదలతో ఉన్నత స్థానం సాధించిన సృజన విజయంపై జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రజా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం తెలంగాణా రాష్ట్ర పుభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజులో భాగంగా కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాలలో ఈ సందర్భంగా ప్రొఫెసర్ శర్వాణి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం వివరాలను వివరిస్తూ విద్యార్థులు ప్రతి ఒక్కరు కార్యక్రమంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులైన జగదీశ్వర్ రెడ్డి, గోపాల్, రాజు, రాజు, నవనీత, శ్రీవాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వాదంలి



**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం గౌరిపల్లి తండాలో సీనియర్ నాయకులు కేతావత్ రాజు నాయక్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కళ్యాణ్ నాయక్, ఉప సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంజి యాదవ్,వార్డు సభ్యులు వస్పుల సురేష్,భాస్కర్ మరియు స్థానిక సీనియర్ నాయకులతో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులు స్వయం ఉపాధితో ఎదగడం అభినందనీయం



**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని కళ్యాణ్ నగర్ కాలనీలో నూతన కార్ డెకార్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యువకులు ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు, చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలు కూడా క్రమంగా పెద్ద స్థాయికి చేరుకుని అనేక మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతాయని తెలుపుతూ,నూతనంగా ప్రారంభించిన కార్ డెకార్స్ వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నూతన కార్ డెకార్స్ యజమాని వెంకటేష్ యాదవ్ మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియాజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బజాజ్ ఫైనాన్స్ స్టాక్ దూకుడు.. భారీ లాభాల్లో ట్రేడింగ్

భారతదేశంలో ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ బజాజ్ ఫైనాన్స్ షేరు నేడు స్టాక్ మార్కెట్‌లో సానుకూలంగా ట్రేడ్ అవుతోంది. ఉదయం 11:41 గంటల సమయానికి ఈ షేరు క్రితం ముగింపు ధర 945.10 తో పోలిస్తే దాదాపు 0.97% (రూ. 9.11) పెరిగి రూ. 954.20 వద్ద కొనసాగుతోంది.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత మైన ఆహారం అందించాలి





**ఆహార పదార్థాల వల్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆకస్మిక తనిఖీ**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆహార భద్రతా చట్టం అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ బృందం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించింది. ఈ పర్యటనలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యుడు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఫుడ్ కమిషన్ ఆధ్వర్యంలో వెల్దండ, కల్వకుర్తి మండలాల్లో విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది పలు ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ షాపులు, ఆస్పత్రులు మరియు రేషన్ గోదాంలను పరిశీలించింది.వెల్దండలోని ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ వెల్దండ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషన్ బృందానికి పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం లేదని గుర్తించారు. భోజనం నాణ్యతపై సిబ్బందిని ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రశ్నించారు. సిబ్బంది నిర్లక్ష్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ వసతులను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఆహార భద్రతా చట్టం అమలులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని చైర్మన్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటామని కమిషన్ వెల్లడించింది.

తరువాత కల్వకుర్తిలోని పాఠశాలలు, ఆసుపత్రి రేషన్ బియ్యం గోదాంలను కూడా కమిషన్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. అనంతరం కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆహార భద్రత విషయంలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను చైర్మన్ ఆదేశించారు.

## హెల్త్ ప్రొఫైల్ తయారీకి కార్యాచరణ





**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మార్చి 06:** జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాలో ఉన్న మహిళలందరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 99 రోజుల కార్యక్రమం అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి క్రింద ఉన్న లక్షా 20 వేల మహిళల హెల్త్ చెకప్ చేస్తూ వారికి డిజిటల్ హెల్త్ కార్డులు అందించేందుకు కార్యాచరణ సిద్దం చేస్తున్నామని అన్నారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు గ్రామం లో పారిశుధ్యం నిర్వహణ ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, ప్రభుత్వ కార్యాలయాలు చాలా రోజులుగా పెండింగ్ ఉన్న ఫైల్స్ చేసేందుకు కూడా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలు భాగస్వామ్యం ఐతే 99 రోజుల కార్యక్రమం విజయవంతం అవుతుందని, మన కార్యక్రమంగా భావించి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వైద్య క్యాంపు లో బీపి,షుగర్ గుర్తింపు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని , షుగర్ తో సర్వ రోగాలు వస్తాయని, దీనిని మంచి ఆహారపు అలవాట్లతో నియంత్రణలో పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ సర్పంచ్ చామంతి శ్రీకాంత్ అధికారులు, పాల్గొన్నారు.

## సిద్దిపల్లె లో ఎస్బిఐ బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రారంభించిన మేనేజర్



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ కమాన్ పూర్** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లె పోచమ్మ గుడి సమీపన (పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో ) శుక్రవారం ఎస్బిఐ బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ ను కమాన్ పూర్ బ్రాంచ్ మేనేజర్ నర్సింగ్ రాజు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆదివరాహ మండల సమైక్య తరపున బిజినెస్ కరస్పాండెంట్ ఏజెంట్ బంగారు శిరీష ఈ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ.. ప్రజలకు సులభంగా బ్యాంకింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ (జూరా) ను ప్రారంభించినట్లు ఈ సందర్భంగా మేనేజర్ తెలిపారు. ఈ కేంద్రం ద్వారా నగదు జమ, నగదు ఉపసంహరణ, ఆధార్ ఆధారిత లావాదేవీలు, ఖాతా సేవలు, తదితర బ్యాంకింగ్ సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వ్యాపారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శివారెడ్డి, ఏపీఎం పద్మ, సిద్దిపల్లె గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, సీసీలు బిక్షపతి, మల్లేశం, ఎమ్మెస్ ఓబీ లు అధ్యక్షురాలు శిరీష, కార్యదర్శి పద్మ, కోశాధికారి రూప, బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత...




**అగ్నిధార న్యూస్ కమన్పూర్** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజున సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గడ్డి చెక్కడం ఊడవడం పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు మేరుగు కుమార్, బోగే లక్ష్మీ, గోడిసెల లింగస్వామి, తూటి రాజు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఎంపీడీఓ ప్రియాంక సందర్శించడం జరిగింది.

## పెంచ్కల్పేటలో సర్పంచ్ వార్డు సభ్యులు శ్రమదానం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో మొదటి రోజు కార్యాచరణలో భాగంగా కమాన్పూర్ మండలంలోని పెంచికల్పేట గ్రామపంచాయతీలో జి పి కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ శ్రీమతి పల్లె మాధవి నారాయణ గారు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది

## ప్రగతి ప్రణాళిక పై సమావేశం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తేదీ 6 - 3 -2026 నుంచి 15- 3-26 వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై శుక్రవారం జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సదయ్య వార్డు సభ్యులు సోప్పరి సంతోష్ కుమార్ ఉద్దమారి పద్మ,, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, వివోఏలు, కారోబార్ బర్ల భూమయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు పోరాడాలి

**40 కులాలను ఓబిసిలో చేర్చాలి.**

**ఎంపీ వంశీకృష్ణకు బీసీ జేఏసీ వినతి.**



పెద్దపల్లిన్యూస్ పెద్దపల్లి, మార్చి 6(కమాన్ రోడ్ ప్రెస్ క్లబ్): ఈనెల 16 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా బిల్లు ప్రవేశ పెట్టేలా కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ ఎంపీని కోరారు. ఈమేరకు శుక్రవారం హైదారాబాద్ లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా పద్ధతి ప్రకారం బిసిలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు దక్కాల్సిందేనన్నారు. ఆదిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కాంగ్రెస్ ఎంపీలు చొరవ చూపాలని కోరారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అవసరమైతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రైవేట్ బిల్లు పెడతామని ఇటీవల హైదారాబాద్ లో చెప్పారని ఆదిశగా కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన బీసీ కులాలను కేంద్ర ప్రభుత్వం కూడా ఓబీసీ జాబితాలో చేర్చేలా ఒత్తిడి పెంచేలా పార్లమెంట్లో ప్రస్తావించాలని ఎంపీని కోరారు. తెలంగాణలో 130 కులాలను రాష్ట్ర ప్రభుత్వం బీసీలుగా గుర్తించగా అందులో 90 కులాలు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఓబీసీ కేటగిరీలో ఉన్నాయన్నారు. మిగిలిన 40 కులాలు మాత్రం ఓబీసీ కేటగిరీలో లేకపోవడంతో తీవ్ర గందరగోళం నెలకొందని ఎంపీకి వివరించారు. ఈ 40 కులాలను ఓబీసీలో చేర్చాలని సతీష్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## జనగామ 6వ డివిజన్‌లో ముమ్మరంగా ఫాగింగ్



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనగామ 6వ డివిజన్‌లో దోమల నివారణ చర్యలను వేగవంతం చేశారు. పెరుగుతున్న దోమల బెడదను దృష్టిలో ఉంచుకుని డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామనిరమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్‌లోని ప్రతి వీధిలో ఫాగింగ్ (పొగ పిచికారీ) కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా ఫాగింగ్ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గల్లీలో దోమల నివారణ మందును పిచికారీ చేయిస్తూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుండెబోయిన భీరయ్య, ఊదరి రవీందర్, గుండెబోయిన సదన్ కుమార్, గోలివాడ రాజబాబు, నీలి తిరుపతి, చుక్కల శ్రీనివాస్, ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతిజ్ఞ



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జనగామ 6వ డివిజన్‌లో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ ఆవుల తోకల శ్యామనిరమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 24 వరకు ప్రతి డివిజన్‌లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం తదితర కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ సంతోష్, బిల్ కలెక్టర్ రవి, ఆర్పీలు, స్థానిక ప్రజలు కలవేణి రవీందర్, జనగామ మహేందర్, ఆర్కే నేత, ఊదరి రవీందర్, సిద్ధ తిరుపతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేరపల్లి లో మంచి నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ కమాన్ పూర్** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో వేసవికాలంలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య ఆధ్వర్యంలో మూలకు పడిన 5 చేతిపంపులతో పాటు మంచినీటి వాటర్ ట్యాంక్ కు నీటి సరఫరా బోరు మోటర్ చెడిపోగా దాని స్థానంలో కొత్త మోటరు బిగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి శ్రీ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి కార్యాచరణ..

**మార్చి 6 నుండి జూన్ 12 వరకు పలు అంశాలపై ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక.**

**అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి..**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

మన ఆరోగ్యం బాగుంటేనే మన గ్రామ ఆరోగ్యం బాగుంటుందని దేశ వ్యాప్తంగా కల్తీ ఆహారం వాడకం వల్ల క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతుందన్నారు. నూనె వాడకం తగ్గించాలని లేకపోతే గుండె సంబంధిత వ్యాధులకు అవకాశం ఉంటుందని అన్నారు. సమస్య తీవ్రం అయ్యే వరకు వేచి చూడవద్దని, మొదటి దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స వల్ల త్వరగా ఆరోగ్యవంతులం కావచ్చని అన్నారు. వైద్య క్యాంపులో బీపి, షుగర్ గుర్తింపు పరీక్షలు నిర్వహిస్తున్నామని , షుగర్ తో సర్వ రోగాలు వస్తాయని, దీనిని మంచి ఆహారపు అలవాట్లతో నియంత్రణలో పెట్టాలని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మెరుగైన వైద్య సేవలతో ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలందరూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునాతన సేవలతో, క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలలో విజయం సాధిస్తూ పేద ప్రజలకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సేవలందిస్తుందని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు కూడా ప్రత్యేకంగా సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారుస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను అందిస్తున్నామని వాటిని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్,ఎంపీడీఓ,జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ అధికారులు, పలు గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై అధికారులు

# ప్రత్యేక దృష్టి సారించాలి



**వనపర్తి :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం లో పాల్గొని.పలు అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశాలలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహం.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి .వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ .మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కోత్వాల్ .రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి.ఐదు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.అటవీ శాఖకు సంబంధించిన చిన్న సమస్యల పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో అవి ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగానే ఉంటున్నాయని ఆయన మంత్రిగారు దృష్టికి తీసుకువచ్చారు.జిల్లా హాస్పిటల్స్ లో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వారిని హైదరాబాద్ సిఫారసు చేస్తున్నారని ఆస్పత్రులలో కావలసిన అన్ని సదుపాయాల ఏర్పాటు కోసం మంత్రిగారి దృష్టి సారించారని ఆయన కోరారు.సమృద్ధిగా యూరియా ఉన్న చిన్న చిన్న సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ బుకింగ్ లాంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్మెట్ లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిస్థాయి అవగాహన లేదని లబ్ధిదారులకు అందుకు సంబంధించిన అవగాహన కల్పించేలా చూడాలని ఆయన సూచించారు.వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొన్ని ప్రాంతాల్లో ఒకలాగా మరికొన్ని ప్రాంతాల్లో ఇంకోలా ఉందని అలాంటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు.ప్రజా రవాణాలకు సంబంధించి ఆటోలలో ఇతరత్రా రవాణా వాహనాలలో ఎక్కువమందిని కూర్చోబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఖీమా అధికారులు దృష్టి సారించి ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

# మహిళా సంఘాలతో ముఖాముఖి

## పాల్గొన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్ :** హైదరాబాద్ జిల్లా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మసాబ్ ట్యాంక్ లోని చాచా నెహ్రూ పార్క్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ – వ్యర్థాల సేకరణ సెంటర్ ను ప్రారంభించారు. హైదరాబాద్ లో మొట్ట మొదటిసారిగా ఏర్పాటు చేసిన అద్దాల లైబ్రరీ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. మహిళా సంఘాలకు 35 కోట్ల రూపాయలు సున్నా వడ్డీ రుణాలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. మహిళా సంఘాలతో ముఖాముఖి సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం 99 రోజుల పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ గ్రామాలు వార్డుల నుండి రాజధాని వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. చాచా నెహ్రూ పార్క్ లో ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించుకున్నాం. 12 వేల గ్రామాల్లో,వార్డుల్లో ,మున్సిపాలిటీ లలో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇక్కడ ఈరోజు ఈ వ్యర్థాల సేకరణ సెంటర్ ప్రారంభించాం. మన ఇళ్లలో ఉండే పాత టీవీ లు ,పాత ఫ్రిడ్జిలు , కంప్యూటర్ ,ల్యాప్ టాప్ లు పాడైపోయిన వాటిని అక్కడే ఉంచడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు.. దానిని ఈ వ్యర్థాల సేకరణ సెంటర్ కి తెచ్చి రీసైక్లింగ్ చేయాలని అన్నారు. ఇక్కడ 1500 చదరపు గజాల స్థలంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించుకున్నాం.. ఇది స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.. పుస్తకాలు డొనేట్ చేయడానికి ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేశాం. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకున్నాం. పట్టణంలో మహిళా సంఘాల సభ్యుల సంఖ్య తక్కువ ఉంది.. ప్రతి మహిళా మహిళా సంఘంలో చేరాలి. మహిళలకు ఉచిత బస్సుతో పాటు అనేక కార్యక్రమాలు చేపట్టింది.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు మహిళల పేరు మీద ఇస్తున్నాం. ఐకేపీ,మహిళా సంఘాల తరుపున బస్సులు ఆర్టీసీ లో నడుస్తున్నాయి.. బస్సులకు మహిళలను యజమానులను చేయడం జరిగింది. మహిళా సంఘాల్లో మహిళలు చేరాలి.. ప్రభుత్వం ఇస్తున్న సున్నా వడ్డీ రుణాలు పొంది ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి. సెట్విన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాం..కుట్టు మిషన్లు అందిస్తున్నాం. మీ కాళ్ళ మీద మీరు నిలబడాలి. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో మహిళలు చురుకుగా ఉండాలి. విద్యా ,వైద్యం ,పర్యావరణం , భద్రత ఇలా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలి. మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.

## డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ వేగవంతం

## ఏసీఐ ఇన్ఫోటెక్ లక్ష్యం

**హైదరాబాద్ :** ఏసీఐ ఇన్ఫోటెక్ ఒక ప్రముఖ గ్లోబల్ ఐటీ కన్సల్టింగ్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ డిజిటల్ యుగంలో సంస్థలు తమ వ్యాపార కార్యకలాపాలను ఆధునీకరించడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి మార్పులను స్వీకరించడానికి సహాయపడుతుందని జగన్నాథ్ వర్మ కనుమూరి అధ్యక్షుడు ఒ అఇా ంఅఎ ఇన్ఫోటెక్ హైదరాబాద్ ఒక్క హోటల్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలిపారు. ఈ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ ఎంటర్ప్రైజ్ అప్లికేషన్స్ రంగాలలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉందని తెలిపారు. వివిధ పరిశ్రమలలోని సంస్థలతో భాగస్వామ్యం చేస్తూ, వారి సామర్థ్యాన్ని పెంచడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ను వేగవంతం చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని వెల్లడించారు. కస్టమర్ సెంట్రిక్ దృక్పథంతో, ఏసీఐ ఇన్ఫోటెక్ సంస్థలు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండే స్కేలబుల్, సురక్షితమైన ఆధునిక టెక్నాలజీ సేవలను అందిస్తుందని వివరించారు. అధునాతన డిజిటల్ సామర్థ్యాలను వ్యూహాత్మక కన్సల్టింగ్తో కలిపి ఏసీఐ ఇన్ఫోటెక్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలకు వారి వ్యాపారాలను మెరుగుపరచడం, పనితీరును పెంచడం దీర్ఘకాలిక అభివృద్ధిని సాధించడంలో తోడ్పడును అందిస్తుందని తెలిపారు.

## రేవంత్కు కులతత్వం ఎక్కువ

## మంద కృష్ణ మాదిగ

**హైదరాబాద్ :** సీఎం కు కృతజ్ఞత భావం కంటే కులతత్వం ఎక్కువ అని నిరూపించుకుంటున్నారు. మొసలి కన్నీరి ఆపి నిజాయితీగా ఉండక పోతే మాదిగలు రేవంత్ పాలనకు ఆడ్డుకట్ట వేస్తారని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం అయన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. ఎన్నడులేని విధంగా మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది రేవంత్ పాలనలోనే. 11 % రెసర్వేషన్ ఇవ్వాల్సి ఉండగా 9% మాత్రమే ఇచ్చారు. దీంతో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది. గత నోటిఫికేషన్ లకు కూడా రెసర్వేషన్ అమలు చేస్తామని చెప్పి మోసం చేసారు. దీంతో వేలాది ఉద్యగాలు నష్టపోయామ్. లోక్సభలో మాదిగలకు ప్రాతినిధ్యం లేకుండా చేసిన ఘనత రేవంత్ రెడ్డి దే. రాజ్యసభలో కూడా అవకాశాలను అడ్డుకున్నది రేవంత్ రెడ్డి నే. ?? మొదటినుంచి రేవంత్ కు సన్నిహితంగా ఉన్న సాంబయ్యను కాదని సకల సౌకర్యాలు అందుకుంటూ సీఎంతో సమానంగా అధికారాన్ని చలాయిస్తున్న వేము నరేందర్ రెడ్డి కి అవకాశం ఇచ్చారు. గతంలోనూ సాంబయ్యకు అన్యాయం చేసింది రేవంత్ రెడ్డినే. బి ఆర్ ఎస్ బీఫామ్ తీసుకున్న కడియం శ్రీహరి కుమార్తెకు కాంగ్రెస్ నుంచి బీఫామ్ ఇప్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. ఇప్పటికేనా మారి భవిష్యత్ లో మాదిగలకు అవకాశం ఇవ్వండి లేక పోతే మీకు అధికారాన్ని ఇచ్చినా వారే మీకు దాన్ని దూరం చేస్తారు అని హెచ్చరించారు. ముఖ్యమంత్రికి సన్మాన సభ చేసేవారు మాదిగ సామాజిక వర్గానికి రెండేళ్లుగా చేస్తున్న అన్యాయాలను సమర్థిస్తూ చేస్తున్నారా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. మాదిగల వల్లే అధికారాన్ని పొందగలిగామని చెబుతున్న రేవంత్ మాదిగలను అనగా తొక్కుతున్నారా అంటూ ప్రశ్నించారు. తీరు మార్చుకోకపోతే అధికారాన్ని ఇచ్చిన వారే దాన్ని దూరం చేసి చూపిస్తారన్న విషయాన్ని మరవద్దని అన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**నల్గొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల సన్నాహక సమావేశం నల్లగొండ జిల్లా నకిరేకల్ లో ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులతో కలిసి నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ గ్రామిణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఏమి అవసరం ఉందో తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గంజాయి నిర్మూలన కోసం పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..

## మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ :** బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హోటల్ కత్రియాలో రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అధ్యక్షతన వేడుకలు జరిగాయి. ఎంపీ బన్సూరి స్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరైయారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విశిష్ట అతిథిగా హాజరైయారు. వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గోన్నారు

## మహిళా డాక్టర్ హిట్ అండ్ రన్

**హైదరాబాద్ :** గాంధీ నగర లో మహిళా కారుతో హిట్ అండ్ రన్ చేసింది. జీరా, భరత్ పెట్రోల్ పంపు వద్ద స్కూటీ నీ ఢీకొట్టి పరారైయింది. వేగంగా డ్రైవ్ చేసి స్కూటీ కి డికొట్టిన దృశ్యాలు సీసీటీవీ లో రికార్డ్ అయ్యాయి. బాధితుడు బీరం కృష్ణ తీవ్ర గాయాలతో అసుపత్రి లో చికిత్సపొందుతున్నాడు. కవాడిగూడ నుండి రాణిగంజి వైపు వెళ్తుండగా గత నెల 2న కారు ఢీకొంది. గాంధీ నగర్ పోలీసులు సీసీ టీవీ పూటేజీ ఆధారంగా కారు నెంబర్ ట్రేస్ చేసారు. కారు నెంబర్ టీఎస్ 08 హెచ్ఎల్ 4682 నిలోఫర్ డాక్టర్ బెక్కం విజయ నిర్మల పేరు పై రిజిస్ట్రేషన్ అయినట్లు గుర్తించారు. హిట్ అండ్ రన్ కేసు నమోదు చేయకుండా 125(జీ) నిర్లక్ష డ్రైవింగ్ కింద కేసు నమోదు చేసారు. హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి మహిళా డాక్టర్ ను అరెస్ట్ చేసి కారు సీజ్ చేయాలని కృష్ణ కుటుంబ సభ్యులు కోరుతున్నారు

## ఫీజు బకాయిలు చెల్లించాలని

## బీసీ సంఘాల నిరసన

**హైదరాబాద్ :** బీసీలకు మంత్రివర్గంలో అన్యాయం జరిగిందని , కనీసం రాజ్యసభలో బీసీలకు చోటు కల్పించపోవడం దురదృష్టకరమని ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ లక్డికాపుల్ లోని హైదరాబాద్ కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. పేద కులాలు ఉన్నత చదువులు చదవడం సీఎం రేవంత్ రెడ్డికి ఇష్టం లేదని ఆరోపించారు. కాంట్రాక్టర్లలకు వేల కోట్లు బిల్లు చేస్తున్నారని కానీ.. రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యడానికి మీనా మేషాలు లెక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమానికి విద్యార్థి లోకం సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం

## పాల్గొన్న మంత్రులు పొంగులేటి, వాకిటి

**ఖమ్మం :** ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన 99 రోజుల ప్రజపాలన విజయవంతం చేయాలని కోరారు. ప్రజాపాలనతో పాటు ప్రగతి ప్రణాళిక సైతం అధికారులు రరూపొందించాలని ఆదేశాలు ఇచ్చారు. 99 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా పని చేయాలి. అందరికి అర్ధమయ్యేలా ప్రణాళిక రూపందించుకోవాలి. ప్రతీ పేదవాడికి అన్నీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన యొక్క ముఖ్య ఉద్దేశం అందరికి తెలియపరచాలి.

శనివారం 7 మార్చి 2026
అగ్నిధార
http://www.agnidharanews.com



## సుశాంత్‌తో ప్రేమ .. గాసిప్స్‌పై మీనాక్షి చౌదరి క్లారిటీ

ప్రస్తుతం టాలీవుడ్‌లో పెళ్లిళ్ల సందడి ఎక్కువగా కనిపిస్తోంది. ఇటీవల విజయ్-రష్మిక వివాహం వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అలాగే మార్చి 6న అల్లు శిరీష్-- నయనిక రెడ్డి వివాహం జరగనుండటంతో సినీ వర్గాల్లో పెళ్లి వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. ఇదే సమయంలో హీరోయిన్ మీనాక్షి చౌదరి వ్యక్తిగత జీవితంపై కూడా కొన్ని గాసిప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె వాటిపై స్పష్టత ఇచ్చారు. తన అందం, నటనతో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించిన హీరోయిన్లలో మీనాక్షి చౌదరి ఒకరు. ఆసక్తికర విషయం ఏమిటంటే, చాలా మంది నటీనటులు డాక్టర్ అవ్వాలని అనుకుని సినిమాల్లోకి వచ్చామని చెబుతుంటారు. కానీ మీనాక్షి మాత్రం నిజంగానే డెంటిస్ట్ చదివి తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. మొదట మోడలింగ్‌తో కెరీర్ ప్రారంభించిన ఆమె, తర్వాత వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ సినిమాల్లో ముందుకు సాగారు. 2019లో వచ్చిన హిందీ సినిమా అప్‌స్టార్ట్స్ ద్వారా మొదటిసారి తెరపై కనిపించిన మీనాక్షి, 2021లో వచ్చిన ఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఖిలాడీ, హిట్: ది సెకండ్ కేసు, గుంటూరు కారం వంటి చిత్రాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన లక్కీ భాస్కర్ ఆమెకు మంచి పేరు తెచ్చింది. అలాగే వెకంటేష్‌తో కలిసి చేసిన సంక్రాంతికి వస్తున్నాం కూడా మంచి విజయాన్ని అందుకుంది. తెలుగు మాత్రమే కాకుండా తమిళంలో కూడా ఆమె పలు సినిమాల్లో నటించారు. ప్రస్తుతం కార్తీక్ దండు దర్శకత్వంలో నాగ చైతన్య హీరోగా నటిస్తున్న 'వృషకర్మ' సినిమాలో మీనాక్షి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఆమె లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా, కొంతకాలంగా మీనాక్షి చౌదరి ఒక తెలుగు హీరోతో రిలేషన్‌లో ఉన్నారని గాసిప్స్ వినిపించాయి. ఆ హీరో మరెవరో కాదు సుశాంత్. వీరిద్దరూ కలిసి నటించినఇచ్చట వాహనాలు నిలుపరాదు సినిమా షూటింగ్ సమయంలో స్నేహం పెరిగి అది ప్రేమగా మారిందని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా స్పందించిన మీనాక్షి, వాటిని పూర్తిగా ఖండించారు. సుశాంత్‌తో తనకు ప్రేమ సంబంధం లేదని, అతను మంచి స్నేహితుడు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ విషయంపై గాసిప్స్ ఎక్కువ కావడంతో మీనాక్షి టీమ్ కూడా స్పందించి ఇద్దరూ కేవలం ఫ్రెండ్స్ మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది.

## కృతి సనన్‌ను తక్కువ చేసి అవమానించాలన్నది నా ఉద్దేశం కాదు

బాలీవుడ్ నటీమణులు యామీ గౌతమ్, కృతిసనన్ మధ్య సోషల్ మీడియా వేదికగా వివాదం తలెత్తింది. ఇటీవల జరిగిన 'జీ సినీ అవార్డ్స్' వేడుకలో కృతి సనన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు.అయితే, ఈ గెలుపును విమర్శిస్తూ రూపొందించిన ఒక వీడియోకు యామీ గౌతమ్ 'లైక్' చేయడంతో నెట్టింట పెద్ద దుమారమే రేపింది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందించడంతో, యామీ తాజాగా సోషల్ మీడియా ద్వారా క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. 'తేరే ఇష్క్ మే' చిత్రంలో నటనకు గానూ కృతి సనన్‌కు ఉత్తమ నటి అవార్డు దక్కిన విషయం తెలిసిందే. అయితే, 'హక్' సినిమాతో ఆ అవార్డుకు యామీ గౌతమ్ మరింత అర్హురాలని నెటిజన్లలో ఒక వర్గం అభిప్రాయపడింది. ఈ క్రమంలో, కృతి సనన్ గెలుపును తక్కువ చేస్తూ.. గతంలో యామీ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ క్లిప్‌ను జోడిస్తూ ఇన్స్టాగ్రామ్‌లో ఒక వీడియో వైరల్ అయ్యింది. ఆ వీడియోలో యామీ, "అవార్డు వస్తేనే మంచి నటి అని కాదు.. నేను ఎవరి గుర్తింపును కోరుకోవడం లేదు" అని అన్న మాటలు ఉన్నాయి. ఈ వీడియోను యామీ లైక్ చేయడంతో, ఆమె కృతిపై అసూయతో ఉందని కొందరు విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో.. ఈ వివాదంపై స్పందిస్తూ, అది పొరపాటున జరిగిన 'లైక్' అని యామీ స్పష్టం చేశారు. "నేను ఒక నటిని కించపరిచేలా ఉన్న వీడియోను లైక్ చేశానని నా దృష్టికి వచ్చింది. ప్రతిరోజూ మమ్మల్ని వందలాది పోస్టుల్లో ట్యాగ్ చేస్తూ ఉంటారు. అవార్డు ఫంక్షన్ హడావిడిలో పొరపాటున ఆ వీడియోపై క్లిక్ అయి ఉండవచ్చు తప్ప, కావాలని చేసింది మాత్రం కాదు. నా కెరీర్‌లో ఎప్పుడూ ఇలాంటి చీప్ పీఆర్ టెక్నిక్స్ ఉపయోగించలేదు. నాకు అసలు పీఆర్ టీమే లేదు. అవార్డుల మీద నా అభిప్రాయం ఏంటో ఎప్పుడో చెప్పేశాను. నేను కేవలం నా పని మీద మాత్రమే దృష్టి పెడతాను. సోషల్ మీడియాలో వచ్చే గాసిప్స్ నమ్మవద్దు, నాకు అంతకంటే మంచి పేరు ఉందని ఆశిస్తున్నాను" అని ఆమె ఘాటుగా సమాధానమిచ్చారు.



## నాగబంధం ఫస్ట్ సింగిల్.. అద్భుతమైన పోస్టర్ రిలీజ్ చేసిన మేకర్స్



మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియన్ మూవీ నాగబంధం అద్భుతమైన కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తోంది. అభిషేక్ నామా దర్శకత్వంలో ఔఎఐ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరోగా నటించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. మార్చి 15న ఉదయం 11:11 గంటలకు నాగబంధం ఫస్ట్ సింగిల్ "నమో రే" రిలీజ్ కానుంది. ఈ పాట నారాయణుడికి నివాళిగా ఆధ్యాత్మికత ప్రజెంట్ చేయబోతోంది. భారీ స్థాయిలో రూపొందుతున్న నాగబంధంలో "నమో రే" సాంగ్ ప్రధాన ఆకర్షణగా నిలవబోతోంది. ఈ పాటలో ఏకంగా 1,000 మంది డ్యాన్సర్లు పాల్గొంటూ, భారతీయ నృత్య కళల వైవిధ్యం, ఐక్యతను ప్రతిబింబించే అద్భుతమైన విజువల్ స్పెక్టాకిల్‌గా రూపొందించారు. ఇక రిలీజ్ చేసిన పోస్టర్‌లో నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌లు సాంప్రదాయ లుక్‌లో కనిపిస్తూ అద్భుతంగా ఆకట్టుకుంటున్నారు. ఈ పాటను అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని ప్రతిబింబించే భారీ సెట్లో చిత్రీకరించడం ద్వారా విజువల్‌గా మరింత వైభవాన్ని అందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. దీంతో సినిమాపై అంచనాలు పెరిగిపోగా.. వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది.

## పెళ్లి పీటలు ఎక్కబోతున్న మరో కుర్ర హీరో.. త్వరలో ఆమెతో నిశ్చితార్థం?

టాలీవుడ్‌లో ఈ ఏడాది పెళ్లి సందడి కొనసాగుతోంది. వరుసగా యువ హీరోలు వివాహ బంధంలోకి అడుగుపెడుతుండగా, ఇప్పుడు మరో కుర్ర హీరో పెళ్లి వార్తలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ కుమారుడు, టాలీవుడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్లు సమాచారం. కొన్ని నెలలుగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వివాహంపై వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ వార్తలు నిజమయ్యేలా కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌కు చెందిన లాయర్ కుటుంబానికి చెందిన యువతి కావ్య రెడ్డితో ఆయన పెళ్లి జరగబోతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కావ్య రెడ్డి తాతగారు జడ్జిగా పనిచేసి రిటైర్ అయ్యారని, ఆమె తండ్రి ప్రస్తుతం న్యాయవాదిగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఇక ఈ వారంలోనే వీరిద్దరి నిశ్చితార్థం జరగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఎంగేజ్‌మెంట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే బెల్లంకొండ కుటుంబం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినీ కెరీర్ విషయానికి వస్తే, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 2014లో వచ్చిన అల్లుడు శీను సినిమాతో హీరోగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ తర్వాత వరుసగా పలు సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది విడుదలైన భైరవం, కిష్కింధపురి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన స్థాయి విజయాలు దక్కలేదు. ప్రస్తుతం ఆయన టైసన్ నాయుడు, హైందవ వంటి సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలు త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. ఒకవైపు కెరీర్‌లో కొత్త సినిమాలతో ముందుకు సాగుతూనే, మరోవైపు వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లి వార్తలు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో అన్నదానిపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.



## గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైన 'కార్మేని సెల్వం'



రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ద్విభాషా చిత్రం 'కార్మేని సెల్వం'. పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మిస్తున్న ఈ మూవీలో విలక్షణ నటులు సముద్రఖని, గౌతమ్ వాసుదేవ్ మీనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఏప్రిల్ 3న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్నట్లు తెలిపారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రానికి అధికారిక థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ పార్ట్‌నర్‌గా చేరింది. ఆధునిక కాలానికి అనుసంధానమైన ఈ కథ ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మంచి ఆసక్తిని రేకెత్తించింది. త్వరలో విడుదల కాబోయే టీజర్‌తో ప్రేక్షకుల్లో మరింత క్యూరియాసిటీని పెంచాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఈ చిత్రం నిజాయితీతో జీవించే ఒక సాధారణ కార్ డ్రైవర్ సెల్వం జీవితం చుట్టూ తిరుగుతుంది. ఆధునిక సమాజంలో ఎదురయ్యే ఒత్తిళ్ల మధ్య అతడు ఎలా ముందుకు సాగుతాడు అనే అంశాన్ని భావోద్వేగభరితంగా చూపించనున్నారు.